सत्यमेव जयते

DEPARTMENT OF
**PERSONAL & TRAINING (DoPT)**

Dr. Marri Chenna reddy
Human Resource Development
Institute of Telangana

GOVT. OF TELANGANA
TRIBAL WELFARE DEPARTMENT

**భారతదేశ ప్రభుత్వం, వ్యక్తిగత & శిక్షణా విభాగం (DoPT) అందిస్తున్న అందరికి శిక్షణా (TFA):**

**విస్తృత శిక్షణా కార్యక్రమంలో (ITP) భాగంగా డా. మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ, హైదరాబాద్**

**వారి సహకారంతో గిరిజన సంక్షేమ శాఖ, తెలంగాణ రాష్ట్రం వారిచే రూపొందిచబడిన**

# పి.యం.ఆర్.సి సిబ్బంది శిక్షణా కరదీపిక




## అకాడమిక్ మానిటరింగ్ మరియు కమ్యూనిటీ మొబిలైజేషన్ లో

## ACMO, GCDO, & SCRPల పాత్ర పై - శిక్షణా కార్యక్రమం

ITP – TWD

2020-21

INTESIVE TRAINING PROGRAM (ITP-TWD)

# TRAINING COURSE ON
# DEVELOPMENT OF ACADEMIC & COMMUNITY MOBILIZATION ACTIVITIES
# TO
# ACMOs, GCDOs & SCRPs

Dr. Marri Chenna Reddy Human Resource Development Institute

&

Tribal Welfare Department, Telangana State

First Edition: 2020

Free Distribution - Not for sale

Published by

Dr. Marri Chenna Reddy

Human Resource Development Institute of Telangana

Road No. 25, Jubilee Hills, Hyderabad – 500033

Phone: +91 40 2354 8487

www.mcrhrdi.gov.in

## Concept Design

**Sri Harpreet Singh, IAS**

Director General (FAC) & Prl. Sectratory to Govt.

Dr. MCRHRDI, Telangana, Hyderabad

**Sri Benuhar Mahesh Dutt Ekka, IAS**

Additional Director General

Dr. MCRHRDI, Telangana, Hyderabad

**Dr. Chritina Z. Chongthu, IAS**

Secretary to govt. & Commissioner of Tribal Welfare, Telangana

**Smt. Divya Parmar**

Prof. & Director (CSDG)

**Sri Mahaveer Prasad Sethy**

Chief Consultant (Training)

Dr. MCRHRDI, Telangana, Hyderabad

## Monitoring and Pioneers

### Tribal Welfare Department

**Sri V. Sarveswar Reddy**

Additional Director

**Dr. E. Naveen Nicolas**

Additional Secretary (TW Grukulam)

**Saida Maloth**

Joint Director (Admin)

**Dr. P. Kalyan Reddy**

Joint Director (TCR & TI)

**Smt. P. Samujwala**

Joint Director (TCR & TI)

**Smt. N. Vijaya Lakshmi**

Deputy Secretary (TW Grukulam)

**K Priyanka**

Deputy Director (Admin)

**Chandana Srape**

Deputy Director (Edn)

### Dr. MCRHRDI, Telangana, Hyderabad

**Dr.K Tirupataiah, IFS (Rtd.)**

Chief Consultant (Training)

**Dr. Sk. Mohammed Nabi**

Director (Trining)

**Sri Srinivas Madhav**

Sr. Faculty

**Smt. K. Soumya Rani**

Faculty

**Sri Srinivas Vadla**

Jr. Faculty

## Compilation, DTP and Cover Page Design

**Sri Ramlal Tejavath**

OSD (Trg & Edn)

O/o the Commissioner of Tribal Welfare, Hyderabad

## Co-Operation

**Sri S. Manohara Swamy**

OSD (Education), Acadcell

O/o the Commissioner of Tribal Welfare, Hyderabad

**Sri S Bojarao**

Principal, PETC, Hyderabad

O/o the Commissioner of Tribal Welfare, Hyderabad

## ITP -TWD Co-Ordinators

**Sri H David Raj**

APO, ITDA (PA)

O/o the Commissioner of Tribal Welfare, Hyderabad

**Sri S. Manohara Swamy**

OSD (Education)

O/o the Commissioner of Tribal Welfare, Hyderabad

**Sri Ramlal Tejavath**

OSD (Trg & Edn)

O/o the Commissioner of Tribal Welfare, Hyderabad

# ముందుమాట

ఈ శిక్షణా కోర్సు యొక్క ప్రధాన లక్ష్యం, పాఠశాల విద్యలో అకడమిక్ కార్యకలాపాల పర్యవేక్షణ నైపుణ్యాలను పెంపొందించుట, విద్యా కార్యకలాపాల అమలులో సమాజ భాగస్వామ్య సమర్థతను పెంచడం కొరకు చేపట్టే కార్యకలాపాల అభివృద్ధి పై అవగాహన మరియు నైపుణ్యాలను పెంపొందించడం.

ప్రాజెక్ట్ రిసోర్స్ సెంటర్స్ (పిఆర్‌సి) టిడబ్ల్యు ఇన్స్టిట్యూషన్స్ యొక్క అకాడెమిక్ కార్యకలాపాలను పర్యవేక్షించడానికి స్థాపించబడ్డాయి, వీటిని ఇప్పుడు ప్రాజెక్ట్ మానిటరింగ్ రిసోర్స్ సెంటర్స్ (పిఎంఆర్‌సి) గా పిలుస్తున్నాం. సీనియర్ మరియు అనుభవజ్ఞులైన ప్యానెల్ గ్రేడ్ హెడ్ మాస్టర్‌ను పిఎంఆర్‌సిల ఎక్స్-అఫిషియో అడ్మినిస్ట్రేటర్‌గా నియమించడం జరిగింది. బాలికల విద్యా కార్యకలాపాల అభివృద్ధికి ఒక గర్ల్ చైల్డ్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ (జిసిడిఓ) ను నియమించడం జరిగింది. పిఎంఆర్‌సి సిబ్బంది యొక్క అధికారాలు, విధులు మరియు బాధ్యతలు ఇప్పటికే పేర్కొనబడ్డాయి. కానీ, ఆ బాధ్యతలను మనం ఎంత వరకు సక్రమంగా నిర్వర్తిస్తున్నమన్నది ఆలోచించాల్సిన అంశం.

ప్రభుత్వ గిరిజన ప్రాథమిక పాఠశాలలను (GPS) మానిటర్ చేయడం కొరకు స్కూలు కాంప్లెక్స్ లు/పే సెంటర్ లు ఏర్పాటు చేయబడ్డాయి. ఆశ్రమ హైస్కూలు/ఆశ్రమ ఉన్నత ప్రాథమిక పాఠశాల యొక్క హెడ్ మాస్టర్ లు స్కూలు కాంప్లెక్స్ పరిధిలోని గిరిజన ప్రాథమిక పాఠశాలలకు ఎక్స్ అఫీషియో అడ్మినిస్ట్రేటర్ ఉన్నారు.

కానీ, ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలు (GPSs) స్కూలు కాంప్లెక్స్/పే సెంటర్ ల HMలు పని భారం ఒత్తిడి వలన సరిగ్గా మానిటర్ చేయడం లేదని గమనించడం జరిగింది. అందువల్ల, GP స్కూళ్ల యొక్క సమర్థవంతమైన పర్యవేక్షణ కొరకు స్కూలు కాంప్లెక్స్ లు/పే సెంటర్ ల్లో SCRPలను (స్కూలు కాంప్లెక్స్ రిసోర్స్ పర్సన్ ) నియమించడం జరిగింది.

అయితే, పిఎమ్ ఆర్ సి సిబ్బందికి అకడమిక్ & కమ్యూనిటీ మొబిలైజేషన్ యొక్క కార్యకలాపాల గురించి అంతగా అవగాహన లేకపోవడం, పాఠశాల విద్య ప్రభావంతగా ఉండాలంటే సమాజ భాగస్వామ్యం అవసరాన్ని గుర్తించకపోవడం మరియు గిరిజన సంక్షేమ శాఖ చేపట్టే వినూత్న కార్యక్రమాలను పర్యవేక్షణ చేసే నైపుణ్యత లోపం కలిగి ఉండటాన్ని గిరిజన సంక్షేమ శాఖ గుర్తించింది. దీని దృష్ట్యా గిరిజన సంక్షేమ శాఖలోని అన్ని PMRC సిబ్బందికి శిక్షణను ఇవ్వాలనే ఉద్దేశ్యంతో, డా. మర్రి చెన్న రెడ్డి, మానవ వనరుల అభివృధి సంస్థ, హైదరాబాద్ వారి సహకారంతో, విస్తృత శిక్షణా కార్యక్రమంలో భాగంగా గిరిజన సంక్షేమ శాఖ, కింది లక్ష్యాలతో ఈ కరదీపికను రూపొందించుట జరిగనది.

ఈ శిక్షణానంతరం పి.యం.ఆర్.సి.సిబ్బంది కింది లక్ష్యాలను సాధించగలుగుతారు.

(1) PMRC స్థాపన యొక్క ప్రాముఖ్యతను వ్యాఖ్యానించగలరు
(2) పి.యం.ఆర్.సి.సిబ్బందికున్న విధులు మరియు బాధ్యతలను వివరించగలరు
(3) పాఠశాలలో సమాజ భాగస్వామ్యమును పెంచుటలో చేపట్టే కార్యక్రమాల జాబితను రాయగలరు
(4) పర్యవేక్షణ చేయు సమయంలో CCE రిజిస్టర్ రాయడంలో ఉపాధ్యాయులు చేయు తప్పులను గుర్తించగలరు
(5) పాఠశాల విద్యలో విద్యాహక్కు చట్టం ప్రభావంను వ్యాఖ్యానించగలరు
(6) నూతన జాతీయ విద్యా విధానం (NNEP) – 2020 వరకు విద్యావ్యవస్థలో పరివర్తన సంస్కరణల గురించి వివరించగలరు
(7) మానిటరింగ్ చేయాల్సిన అంశాలను/రంగాలను గుర్తించగలుగుతారు

గిరిజన విద్యార్థులకు నాణ్యమైన, గుణాత్మక విద్యను అందిస్తూ ఉత్తమ ఫలితాలను సాధించుటకు మారిన నూతన విద్యా విధానమునకు అనుగుణంగా మానిటరింగ్ వ్యూహాలను మార్చుకోవలసి ఉన్నది. అంతే కాకుండా, గిరిజనులు అన్ని రంగాలలో అభివృధి సాధించడానికి గిరిజన సంక్షేమ శాఖ అమలుపరుస్తున్న విద్య, ఆరోగ్య, గిరిజన సంస్కృతి పరిరక్షణ మరియు ఆర్థికపరమైన కార్యక్రమాలు సరిగ్గా అమలయ్యేలా పర్యవేక్షణ ఆవశ్యకత ఎంతైనా ఉంది. అందుకు ఈ శిక్షణా కార్యక్రమం దోహదపడుతుందని ఆశిస్తున్నాం.

# విషయ సూచిక



| క్ర. సం. | రోజు | విషయాంశం | పేజీ. నెం. |
|---|---|---|---|
| 1 | మొదటి రోజు | ప్రాజెక్ట్ మానిటరింగ్ రిసోర్స్ సెల్ ఏర్పాటు – ఆవశ్యకత | 1-3 |
| 2 | | ప్రాజెక్ట్ మానిటరింగ్ రిసోర్స్ సెల్ – విధులు – బాధ్యతలు | 4-8 |
| 3 | రెండవ రోజు | కమ్యూనిటీ మొబిలైజేషన్ | 9-21 |
| 4 | | నిరంతర సమగ్ర ముల్యాంకన సాధనాలు – గ్రేడింగ్ విధానం పై అవగాహన | 22-30 |
| 5 | | పాఠశాల విద్యలో విద్యాహక్కు చట్టం, 2009 – ప్రభావం | 31-52 |
| 6 | మూడవ రోజు | నూతన జాతీయ విద్యావిధానం (NNEP) - 2020 వరకు విద్యా వ్యవస్థలో పరివర్తన సంస్కరణలు – ఒక ఆత్మావలోచనం | 53-76 |
| 7 | | అకాడమిక్ మానిటరింగ్ | 77-85 |
| 8 | | SOP/Guidelines for Health and Safety protocols for Reopening of Schools and Learning with Physical/Social Distancing | 86-127 |
| 9 | | చెక్ లిస్ట్ లు (G.Os/CIRCULARs/MEMOs/FORMATs) | |

# 1. ప్రాజెక్ట్ మానిటరింగ్ రిసోర్స్ సెల్ ఏర్పాటు – ఆవశ్యకత

## (Project Monitoring Recourse Cell (PMRC) – Establishment – Importance )

**కింది వాటిపై మీ ప్రతిస్పందన తెలపండి:-**

- PMRC లను ఎప్పుడు ఏర్పాటు చేసారు?
- PMRC లను గతంలో ఏ పేరుతో ఏర్పాటు చేసారు?
- PMRCలను ఏ లక్ష్యాలను సాధించుటకు ఏర్పాటు చేసారు?

**తెలుసుకోవాల్సిన అంశాలు (లక్ష్యాలు):-**

ఈ అంశమును నుండి మీరు కింది లక్ష్యాలను సాధించగలుగుతారు.........

- PMRC లు ఏర్పడిన విధానాన్ని వివరించగలుగుతారు
- PMRC సిబ్బందిని గుర్తించగలుగుతారు
- PMRC లక్ష్యాలను వ్యాఖ్యానించ గలుగుతారు
- పాఠశాల సముదాయాల ఆవశ్యకతను వివరించగలుగుతారు
- PMRC Organogramను గీయగలుగుతారు

### పరిచయం (Introduction) :-

G.O.R.T. No.173 SW/TW.Edn./Dept., Dated:25.03.2000 ప్రకారం ఉమ్మడి ఆధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం (9) **Project Recourse Centers (PMRCs)** లను ITDA పరిధిలో ఏర్పాటు చేయుట జరిగినది.

తేది: 21.07.2010 న ITDA, భద్రాచలం యందు సర్వశిక్షా అభియాన్ (SSA) మరియు ITDA అధికారులతో సంయుక్త సమావేశం నిర్వహించడం జరిగినది. ఇందులో భాగంగా PRC లను బలోపేతం చేసేందుకు గాను ఒక ముసాయిదా కార్యాచరణ (Draft Action Plan) రూపొందించుట జరిగినది. మేమో ఆర్.సి.నెం.D2/8356/2010, తేది: 04.11.2010 ప్రకారం ఈ ముసాయిదా ఆమోదం పొంది Project Recourse Centers (PMRCs) లను పేరు మారుస్తూ Project Monitoring Recourse Cell (PRC) గా నామకరణం చేస్తూ ఉత్తర్వులను జరిచేయుట జరిగినది.

ఈ ఉత్తర్వులలో ముఖ్యంగా విద్యా కార్యక్రమాలను బలోపేతం చేసేందుకు గాను కింది అంశాలను పొందు పరుచుట జరిగినది.

### 1. సిబ్బంది (Staff):

ఉమ్మడి ఆధ్రప్రదేశ్ లో ఒక్కొక ITDA పరిధిలో చాల ఆశ్రమ పాఠశాలలు ఉండేవి. కావున ఆయ పాఠశాలలో విద్యను మరింత బలోపేతం చేసేందుకుగాను, అకాడమిక్ పరంగా పర్యవేక్షణ చేస్తూ అవసరమైనప్పుడెల్ల ఉపాధ్యాయులకు శిక్షణా తరగతులు ఏర్పాటు చేయుటకు మరియు విద్యలో, పాఠశాల అభివృధిలో సమాజ భాగాసామ్యమును ఎక్కువగా పాల్గొనేల చేయుటకు కింది సిబ్బందిని ఏర్పాటు చేయుట జరిగింది.

i. Academic & Training Officer (ATO)
ii. Community Mobilizing Officer (CMO)
iii. Girl Child Development Officer (GCDO)
iv. Data Entry Operator (DEO)
v. Attender

## 2. మౌలిక వసతుల కల్పన (Infrastructure):

ఇందుకు గాను ITDA లోనే ఒక కార్యాలయంను ఏర్పాటు చేస్తూ, అకాడమిక్ పరంగా పర్యవేక్షణ చేయుటకు మరియు ఇతరాత్ర కార్యక్రమాలను చేయుటకు గాను కింది మౌలిక సౌకర్యాలను కల్పించడం జరిగనది.

i. కంప్యూటర్స్, ప్రింటర్స్, ఇంటర్నెట్, & ల్యాండ్ ఫోన్ సౌకర్యం

ii. ఒక హైర్ వెహికిల్ (ఒక అద్దె వాహనం)

iii. మొబైల్ ఫోన్ సౌకర్యం

iv. ఫర్నిచర్ (30,000/- విలువనైనవి)

v. కాంటిజేన్సి (15,000/- సంవత్సరానికి)

## 3. లక్ష్యాలు (Objectives):

ముఖ్యంగా PMRC లను కింది రెండు లక్ష్యాలతో ఏర్పాటు చేయుట జరిగినది.

- గిరిజన ఆవాస ప్రాంతాలలో ప్రాథమిక మరియు ప్రాథమికోన్నత పాఠశాలలను బలోపేతం చేయుట
- గిరిజన ఆవాస ప్రాంతాలలో ప్రాథమిక, ప్రాథమికోన్నత మరియు ఉన్నత పాఠశాలల విద్యా ప్రమాణాలను మేరుగుపర్చుట

## పాఠశాల సముదాయ వ్యవస్థ నిర్వహణ (Establishment of School Complexes):-

G.O.Rt.s.No.173, Dt: 25.03.2000 ప్రకారం అన్ని యాజమాన్య పరిధిలోని కొన్ని కమ్యునిటీ పాఠశాలలను, గిరిజన విద్యా వికాస కేంద్రాలను (GVVK) {గమనిక: ప్రస్తుతము వీటిని ప్రభుత్వ గిరిజన ప్రాథమిక పాఠశాలలుగా (GPS) పిలువ బడుతున్నాయి}, ఎయిడెడ్ స్కూల్స్, మండల ప్రాథమిక పాఠశాలలు మరియు ప్రాథమికోన్నత పాఠశాలలను కలిపి విద్యా విషయక కార్యకలాపాలు మరియు పరిపాలన నిర్వహణకు ఏర్పాటు చేసిన కేంద్రాలే **పాఠశాల సముదాయాలు (School Complexes).** ఈ సముదాయాలు పాఠశాలలకు, మండల, జిల్లా కార్యాలయాలకు, PMRC లకు వారధిగా పనిచేస్తుంది. పాఠశాల సముదాయాలకు సంబంధిత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈ సముదాయాలకు ఛైర్మన్ గా వ్యవహరిస్తారు.

### పాఠశాల సముదాయ లక్ష్యాలు:-

పాఠశాల సముదాయాలు కింది లక్ష్యాలతో ఏర్పడినది.

i. పాఠశాల సముదాయాల పరిధిలోని పాఠశాల విద్యా ప్రమాణాలను పెంపొందించుట

ii. పాఠశాల సముదాయాల పరిధిలోని పాఠశాల పరిపాలనా సామర్థ్యం పెంపొందించుట

iii. పాఠశాల సముదాయాల పరిధిలోని ఉపాధ్యాయుల బోధనా నైపుణ్యాలు అభివృద్ధి చెందునట్లు చూడుట

iv. బోధనాభ్యసన ప్రక్రియలకు సంబంధించిన అంశాలకు చర్చ వేదికలను ఏర్పాటు చేయుట (TC Classes)

v. ఉపాద్యాయులకు వృత్యంతర శిక్షణా కార్యక్రమాలు నిర్వహించుట

vi. విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పెంచే విధంగా ప్రణాళికలు రచించుట

vii. గిరిజన విద్యార్థుల ప్రవేశాలు, నిలుపుదల పెంచుటకై నూతన పద్ధతుల ద్వారా విద్యాబోధన నైపుణ్యాలు పెంచుటకు చర్యలు గైకొనుట

viii. పాఠశాలలు లేని ఆవాస ప్రాంతాలు గుర్తించుట, అక్కడ పాఠశాలలు నేకొల్పుటకు చర్యలు గైకొనుట

ix. Village Tribal Development Agencies (VTDA), Community Health Workers లాంటి సామాజిక సంస్థల ఏర్పాటు చేయుట

పై లక్ష్యాలను సాధించుటకు గాను అనుభవజ్ఞులైన ఉపాద్యా యులను (SGTALFL HM) స్కూల్ కాంప్లెక్స్ రిపోర్స్ పర్సన్ (SCRP) గా డిప్యుటేషన్ పై నియమించుట జరిగినది.

**పి.ఎం.ఆర్.సిల పునర్వ్యవస్థీకరణ:-**

నూతన తెలంగాణా రాష్ట్రం ఏర్పడిన తరువాత నూతన జిల్లాలను ఏర్పాటు చేయుట జరిగినది, నూతన జిల్లాలు ఏర్పడటం మూలాన ITDA పరిధిలోని పాఠశాలల సంఖ్య తగ్గింది. కావున, Procgs.Rc.No.8012/ACadcell2016, dt 15.12.2016 ప్రకారం అంతకు ముందు ఉన్న తెలంగాణాలోని మూడు ITDA పరిధిలోని PMRC లతో పాటు మరో (7) కొత్త PMRCలను ఏర్పాటు చేస్తూ కింది తెలుపబడిన సిబ్బందితో పునర్వ్యవస్థీకరణ కొరకు ఉత్తర్వులు జరిచేయుట జరిగినది.

i. Academic & Community Mobilizing Officer (ACMO)

ii. Girl Child Development Officer (GCDO)

iii. Data Entry Operator (DEO)

**Organogram of PMRC including TWD: -**




**ముగింపు:-**

గిరిజన ఆవాస ప్రాంతాలలో ఉన్న గిరిజన విద్యా సంస్థలను బలోపేతం చేసేందుకుగాను ఉన్నతమైన లక్ష్యాలతో PMRC లను వివిధ దశలలో వాటి పని తీరును మెరుగుపరుచటకై గిరిజన సంక్షేమ శాఖ ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ మార్గదర్శకాలను జారి చేస్తూనే ఉంది.. కావున, మార్గదర్శకాలకు అనుగుణంగా నిర్ధారించిన PMRC లక్ష్యాలను సాధించే దిశగా PMRC సిబ్బంది పనిచేస్తున్నప్పటికీ పనితీరు కొంత పెరుగుపడాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది

# 2. ప్రాజెక్ట్ మానిటరింగ్ రిసోర్స్ సెల్ – విధులు – బాధ్యతలు

## (Project Monitoring Recourse Cell (PMRC) – Functions – Responsibilities)

**ఆలోచించి ప్రతిస్పందించండి:-**

- PMRC ఎటువంటి కార్యకలాపాలు నిర్వహిస్తుంది?
- PMRC, స్కూల్ కంప్లెక్స్ లు ఉన్నప్పటికీ SCRP లను నియమించుట ఆవశ్యకత ఏమిటి?
- మీరు స్కూళ్ళను సందర్శించు సమయంలో ఏ ఏ విషయంశాలలో విద్యార్థులు సామర్థ్యాలు సాధించలేకపోతున్నారో గుర్తించారా? గుర్తిస్తే మీరు ఆయా సంబంధిత ఉపాధ్యాయులకు ఎటువంటి శిక్షణా ప్రణాళికలు అమలు చేసారు? మీ అభిప్రాయం తెలపండి.

**తెలుసుకోవాల్సిన అంశాలు (లక్ష్యాలు):-**

ఈ అంశము నుండి మీరు కింది లక్ష్యాలను సాధించగలుగుతారు........

- PMRC లు నిర్వహించాల్సిన కార్యకలపాలను వివరించ గలుగుతారు
- PMRC సిబ్బంది వారి వారి బాధ్యతలను & విధులను వ్యాఖ్యానించ గలుగుతారు
- ACMOలు, GCDOలు , స్కూల్ కంప్లెక్స్ లు & SCRP గిరిజన సంక్షేమ శాఖ చేపట్టే కార్యక్రమాలను సమన్వయంతో నిర్వహించుకో గలుగుతారు

**పరిచయం (Introduction):-**

ఇంతకు ముందు విషయంశములో PMRC మరియు School Complex ఏర్పడిన విధానం మరియు వాటి లక్ష్యాలు, ఆవశ్యకత గురించి తెలుసుకొని ఉన్నారు. ITDA పరిధిలో ఈ (3) PMRC లతో పాటు మిగిలిన మైదాన ప్రాంతలలో కూడా ఉన్న గిరిజన విద్యా సంస్థలను బలోపేతం చేసేందుకుగాను (7) మిని PMRC అను ఏర్పాటు చేయడం జరిగినది,

గిరిజన ఆవాస ప్రాంతాలలో మరియు మైదాన ప్రాంతాలలో ఉన్న గిరిజన విద్యార్థులలో విద్యా ప్రమాణాలను మెరుగుపరిచేసేందుకు గాను మరియు PMRC లక్ష్యాలను సాధించే దిశగా గిరిజన సంక్షేమ శాఖా, ACMOలకు, GCDOలకు, స్కూల్ కంప్లెక్స్ లకు మరియు SCRP లకు కొన్ని విధి విధానాలను రూపొందించుట జరిగినది. కావున, ACMOలు, GCDOలు, స్కూల్ కంప్లెక్స్ లు, మరియు SCRPలు కింద తెలిపిన విధంగా తమ తమ విధులు - బాధ్యతలను తప్పక పాటించవలసిన ఆవశ్యకత ఉన్నది. విషయాంశములో ఆయా విధులు - బాద్యతల గురించి తెలుసుకుందాం.

**1. PMRC విధులు (Functions of PMRCs):-**

i. గిరిజన ప్రాంతంలోని ప్రాథమిక మరియు ఉన్నత పాఠశాలలను బలోపేతం చేయడం
ii. గిరిజన ప్రాంతంలోని పాఠశాలల అభివృధిలో సమాజు భాగాసమ్యం పెంపొందించే విధంగా కార్యకలాపాలు నిర్వహించడం
iii. గిరిజన ప్రాంతంలోని బాలికల విద్యను బలోపేతం చేయడం
iv. విద్యా ప్రమాణాలను మెరగుపరిచే కార్యక్రమాలు నిర్వహించడం
v. ఉపాధ్యాయులకు వృత్యంతర శిక్షణా కార్యక్రమాలు నిర్వహించడం
vi. ITDA ప్రాజెక్ట్ అధికారికి, DIDOలకు, DEOలకు మరియు అకాడమిక్ సెల్, గిరిజన సంక్షేమ శాఖకు అనుసంధాన కర్తగా వ్యవహరించడం
vii. గిరిజన సంక్షేమ శాఖ అకాడమిక్ పరంగా నిర్వహించే విన్నూత్న కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో అమలు పరచడం మరియు పర్యవేక్షణ చేయడం
viii. పై అధికారులు ఆమోదించే ముఖ్యమైన కార్యక్రమాలు అమలు పరచటం

## 3. ACMO ల విధులు – బాధ్యతలు (Role & Responsibilities of ACMO):-

1. RVM (SSA/RMSA) మార్గదర్శకాలను క్షుణ్ణంగా అర్థం చేసుకొని దానికి అనుగుణంగా వ్యవహరించాలి. RVM (SSA / VRMSA) మార్గదర్శకాలలో చెప్పిన విధంగా అన్ని ఆశ్రమ పాఠశాలలలో అవసరమైన మౌలిక సదుపాయాలను ఉండేలా చూడాలి. ఒకవేళ లేనట్లయితే ప్రతిపాదనలను తయారు చేసి RVM (SSAIRMSA)కు PO/DTDO ద్వారా అందేలా చేయాలి.
2. PMRC బృందానికి ACMO సమర్ధవంతమైన నాయకుడిగా వ్యవహరించాలి.
3. ACMO తన పరిధిలోని గిరిజన ప్రాంతంలోని స్కూళ్లలో నాణ్యమైన విద్యను పెంపొందించడంలో క్రియాశీలక పాత్ర పోషించాలి.
4. అకడమిక్ సెల్ తో సంప్రదించి ట్రైనింగ్ లు, తనిఖీలు మరియు మానిటరింగ్ యొక్క వార్షిక యాక్షన్ ప్లాన్ తయారు చేయడం మరియు ఆమోదం కొరకు పి.ఓ.డిటిడిఓలకు సమర్పించడం.
5. విద్యా కార్యకలాపాలు, టీచర్ల, హెచ్.ఎమ్ లు, ఎస్.సి.హెచ్.ఎమ్ లు, MEOలతో సమీక్ష సమావేశాలు మొదలైన వాటి అమలుకు డిటిడివోకు సహాయపడటం మరియు జిల్లామండల/పాఠశాల కాంప్లెక్స్ స్థాయిలో వర్క్ షాపులు మరియు సెమినార్లు నిర్వహించడం.
6. GCD0ల సమన్వయంతో TW డిపార్ట్ మెంట్ యొక్క అన్ని స్కూళ్లు, టీచర్ల, హెచ్ డబ్యువోల, గ్రాంట్ ల యొక్క డేటాను సేకరించడం మరియు నిర్వహించడం.
7. ఉపాధ్యాయులకు, సి అర్ టిలకు, హెచ్ ఎమ్ లకు, హెచ్ డబ్ల్యువోలకు, కమ్యూనిటీ మొదలైన వారికి ట్రైనింగ్ యొక్క అవసరాలను గుర్తించడం మరియు జిల్లా, మండల మరియు స్కూల్ కాంప్లెక్స్ స్థాయిలో ప్రత్యేక ట్రైనింగ్ కార్యక్రమాలు నిర్వహించడం కొరకు ప్రతిపాదనలను చేయడం.
8. TWA స్కూళ్లు/హాస్టల్స్ /జిపి స్కూళ్లలో విద్య నాణ్యతను మెదుగుపరచడం కొరకు RVM (SSA)/RMSACTW ద్వారా నిర్వహించబడ్డ విభిన్న కార్యక్రమాలను మానిటరింగ్ మరియు మదింపు చేయడం.
9. ప్రతి నెలా ప్రాథమిక పాఠశాలలు, ప్రాథమికోన్నత పాఠశాలలు, పాఠశాల సముదాయాలు, ఎంఆర్ సీలను సందర్శించి C & D గ్రేడ్ స్కూళ్లపై ప్రత్యేక దృష్టి సారించడం, స్కూళ్లను సందర్శించడం కొరకు కనీసం 15 రోజుల టూర్ ప్లాన్ ను ముందుగానే తయారు చేసి ఆయ సంబంధిత అధికారులకు అందిచడం.
10. ప్రతినెలా కనీసం 5 స్కూలు కాంప్లెక్స్ మీటింగ్ లు మరియు 3 MRC మీటింగ్ లకు హాజరు కావడం మరియు నాణ్యమైన విద్యను అందించడం కొరకు అకడమిక్ గైడన్స్ అందించడం, స్కూలు గ్రాంట్, స్కూలు మెయింటెనెన్స్ గ్రాంట్ మరియు టీచర్ గ్రాంట్ యొక్క రసీదు మరియు వినియోగాన్ని ACMO మానిటర్ చేయలి.
11. స్కూళ్ళు స్కూలు కాంప్లెక్స్ లో లికార్డుల తనిఖీ చేయడం.
12. డిస్ట్రిక్స్ సబ్జెక్ట్ ఫోరమ్ లను ఏర్పాటు చేయడం, వారికి ట్రైనింగ్ లు అందించడం, తద్వారా విభిన్న కార్యక్రమాల్లో వారి సేవలను ఉపయోగించడం.
13. గిరిజన ప్రాంతంలో విద్య నాణ్యతను మెరుగుపరచడం కొరకు జిల్లాలోని డైట్/బి.ఎడ్ అధ్యాపకులతో మరియు ఇతర విద్యావేత్తలతో అకడమిక్ మీటింగ్ లు నిర్వహించడం.
14. గిరిజన సంక్షేమ శాఖ ద్వారా నిర్వహించబడుతున్న సబ్జెక్ట్ క్లబ్ లు, డిజిటల్ క్లాసులు, మన టివి, సమ్మర్ సమ్మిట్, స్పోర్ట్స్ & గేమ్స్ మొదలైన కార్యక్రమాలను మానిటరింగ్ చేయడం.
15. పాఠశాలను దత్తత తీసుకోవడం, దత్తత తీసుకున్న పాఠశాలనందు లభించే అన్ని వనరులను వినియోగించుకొని, విద్యలో ఆధునిక సాంకేతిక పద్ధతులను అమలు చేయిస్తూ మోడల్ స్కూల్ గా తయారు చేయడం.

16. స్కూలుకు వెళ్లే పిల్లల యొక్క సమాచారం, బడి బయట పిల్లల సమాచారం సేకరించడం, బడి బయటి పిల్లల కారణాలను సర్వేలు నిర్వహించడం. నారి సమాచారమును ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ వారిని బడికి రప్పించడంలో HM లకు సలహాలు సూచనలు చేస్తూ అడ్మిషన్ లో పురోగతి సాధించడం.
17. గిరిజన సంక్షేమ శాఖలోని అన్ని పాఠశాలల SMC సభ్యులతో సమావేశాలు ఏర్పాటు చేయడం, వారికి అవసరమగు శిక్షణా కార్యక్రమాలను నిర్వహించడం.
18. పిల్లల్లో నాణ్యమైన విద్యను మెరుగుపరచడంలో సమాజ భాగస్వామ్యం పెంపొందించడంలో ప్రముఖ పాత్ర పోషించడం.
19. సమాజ భాగస్వామ్యం సహాయంతో బాలకార్మికులను పాఠశాలల్లో చేరే విధంగా కృషి చేయడం.
20. RVM యొక్క ఇన్ క్లూజివ్ ఎడ్యుకేషన్ సిబ్బందితో సమీక్షా సమావేశాలు నిర్వహించడం. ఇన్ క్లూజివ్ ఎడ్యుకేషన్ మానిటర్ చేయడం మరియు DIDO, SPD (RVM) మరియు CTWWు రిపోర్టింగ్ చేయడం.
21. పిల్లలు క్రమం తప్పకుండా స్కూళ్ళకు హాజరయ్యేలా చూడటం కొరకు వినూత్న కార్యక్రమాలను నిర్వహించడం
22. పై అధికారులు సూచించిన ముఖ్యమైన కార్యక్రమాలు అమలు పరచటం

**4. GCDO ల విధులు – బాధ్యతలు (Role & Responsibilities of GCDO):-**

1. ప్రాథమిక & బాలికల విద్య కోసం డిటిడి., ఎ.సి.ఎం.ఓలు, ఆర్ వి ఎం ప్రాజెక్టు అధికారుల సమన్వయంతో పనిచేయడం.
2. 0-14 సంవత్సరాల వయస్సు ఉన్న జాలికల వివరాల సేకరణ చేయడం, విశ్లేషించడం మరియు నిర్వహణ చేయడం.
3. బాలికల అభివృద్ధి కొరకు ప్రత్యేక కార్యక్రమాల రూపకల్పన చేయడం మరియు వాటిని సక్రమంగా అమలు పరచడం.
4. బాలికల విద్య అభివృద్ధికి స్కూల్ హెచ్.ఎం, లకు తగు సూచనలు సలహాలు ఇవ్వడం.
5. బాలికల నమోదు, నిలుపుదల మరియు నాణ్యమైన విద్య కొరకు కమ్యూనిటీ మొబిలైజేషన్ కార్యకలాపాలను నిర్వహించడం.
6. బాలికల స్కూళ్లను సందర్శించడం మరియు స్కూలు సమర్థవంతంగా పనిచేయడానికి సూచనలు మార్గదర్శకాలు ఇవ్వడం.
7. బడి మానేసిన బాలికలను (బడి బయటి పిల్లలు) ఆశ్రమ బాలికల పాఠశాలలలో, కేజీబీవీ, మిన్ గురుకులాలలో, TTWREI బాలికల పాఠశాలల్లో బాలికలను నమోదు చేసేలా చర్యలు తీసుకోవాలి.
8. కేజీబీవీల్లో డ్రాప్ అవుట్లు (బాలికలు) తగ్గించేందుకు చర్యలు తీసుకోవడం.
9. బాలికా విద్య అభివృద్ధి కోసం మధర్ కమిటీలు, మహిళా కమిటీలతో సమన్వయ సమావేశాలు నిర్వహించడం.
10. ప్రతినెలా TW ఆశ్రమ బాలికల స్కూళ్లు మరియు హాస్టళ్లను సందర్శించడం.
11. బాలికల టీడబ్ల్యూ ఆశ్రమ పాఠశాలల్లో సెమినార్లు నిర్వహించడం, బాలికల భద్రత, వ్యక్తిత్వ వికాసంపై విషయ నిపుణులతో అవగాహన సదస్సులు నిర్వహించడం.
12. బాలికాల విద్యాలయాల్లో బాలికల ఆరోగ్య రికార్డులు మరియు రెగ్యులర్ menstruation (రుతుస్రావ) రికార్డులను తనిఖీ చేయడం.
13. ప్రతి నెలా 25 వ తేదీ లోగా సంబంధిత డిటిడిఓలకు ప్రతి నెలా 25 వ తేదీ వరకు తాత్కాలిక టూర్ కార్యక్రమాన్ని ముందుగానే సమర్పించడం,
14. ప్రతి నెలా 5వ తేదీలోగా టూర్ డైరీ సమర్పించడం.
15. టాయిలెట్లు, బాత్ రూమ్ లు, డార్మిటరీలు మరియు డైనింగ్ హాల్ యొక్క మెయింటెనెన్స్ తనిఖీ చేయడం మరియు పరిశుభ్రతను ధృవీకరించడం.
16. పై అధికారులు సూచించిన ముఖ్యమైన కార్యక్రమాలు అమలు పరచటం.

## 5. పాఠశాల సముదాయ హెచ్.ఎం. ల విధులు (FUNCTIONS OF H.M OF THE SCHOOL COMPLEX /PAY CENTRE):-

1. జిల్లా కలెక్టర్ పి. ఓ డిటిడిఓల సూచనల మేరకు విద్య, ఆరోగ్యం, పోషణ మరియు ఇతర సంబంధిత అంశాలపై సంవత్సరానికి ఒక్కసారి కళాజాతాలను నిర్వహించడం.
2. ప్రతి సంవత్సరం 5 నుంచి 14 సంవత్సరాల వయస్సు ఉన్న పిల్లల వార్షిక సర్వే నిర్వహించడం కొరకు జిల్లా కలెక్టర్/పి..ఓ/ డిటిడిలు అవసరమైన మార్గదర్శకాలు, ఫార్మెట్లు మరియు రిజిస్టర్ అను సరఫరా చేయడం జరుగుతుంది. ప్రభుత్వం ద్వారా ఇవ్వబడ్డ ఆదేశాలకు అనుగుణంగా సర్వే చేపట్టి ప్రతి విద్యార్థికి విద్యను అభ్యసించడానికి ఒక నిర్దిష్ట పాఠశాల గుర్తించి, వారి విధ్యాభివృధికై పాటుపడటం.
3. డ్రాప్ అవుట్ విద్యార్థులను గుర్తించడం మరియు వారిని తిరిగి స్కూలుకు తీసుకురావడానికి అవసరమైన చర్యలు తీసుకోవడం కొరకు ఒక ప్రణాళికను అమలు చేయడం
4. జి.పి స్కూళ్ల టీచర్ల వేతనాల చెల్లింపు సకాలంలో అందేటట్లు చూడటం.
5. జి.పి స్కూళ్ల ఉపాధ్యాయులందరికీ రెండు రోజుల ఓరియెంటేషన్ ట్రైనింగ్ కార్యక్రమాన్ని నిర్వహించడం
6. జిల్లా కలెక్టర్)పి.ఓడిటిడివోల ఆదేశాలకు అనుగుణంగా VTDAలకు, CHWలకు, లైజనింగ్ వర్కర్ లకు మొదలైన వారికి అవసరమగు శిక్షణా కార్యక్రమాలు నిర్వహించడం
7. స్కూలు కాంప్లెక్స్, పే సెంటర్ యొక్క ఎక్విప్ మెంట్ మరియు మెటీరియల్ ని మెయింటెన్ చేయడం
8. జిల్లా కలెక్టర్ (పి.ఓ/ డిటిడిఓలు లేదా ప్రభుత్వం ద్వారా అప్పగించబడ్డ ఏదైనా ఇతర పనిని అమలు చేయడం

## 5. SCRP ల విధులు - బాధ్యతలు (Role & Responsibilities of SCRPS):-

సూలు కాంప్లెక్స్ రిసోర్స్ పర్సన్ యొక్క జాబ్ ఛార్డు లో ఇవి ఉంటాయి

A. విద్యా ప్రమాణాలను మెరుగుపరిచే విధులు
B. పాఠశాల వాతావరణం మెరుగుపరిచే విధులు
C. సమాజ భాగస్వామ్యాన్ని పెంచే విధులు

### A. విద్యా ప్రమాణాలను మెరుగుపరిచే విధుల (ACADEMIC IMPROVEMENT RUNCTIONS)

1. SCRPలు ప్రతిరోజూ తమ పరిధిలోని ఒక జిపి స్కూలును తప్పక సందర్శించాలి మరియు రోజంతా అక్కడే ఉంటూ తరగతి గదుల్లో గుణాత్మక బోధనాభ్యసన ప్రక్రియను పరిశీలించి అవసరమైతే టీచర్లకు ఆన్ జాబ్/ఆన్ సైట్ గైడెన్స్ అందించాలి.
2. జి.పి. స్కూలు సందర్శనలో కింది అంశాలు గమనించాలి
   - తరగతి గది నిర్వహణ పరిశీలించడం, లోపాలను గుర్తించడం
   - సందర్శించిన రోజున ఆ పాఠశాల ఉపాధ్యాయులకు ఆదర్శంగా ఉండేందుకు ఒక మోడల్ లెసన్ తయారుచేసుకొని బోధించడం.
   - ప్రతి సందర్శనకు కనీసం 120 నిమిషాల వ్యవధిని కేటాయించాలి (ఒక గంట తరగతి గది నిర్వహణ పరిశీలన, ఒక గంట మోడల్ లెస్సన్ చెప్పుటకు)
3. తమ పరిధిలోని ఉపాధ్యాయుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని, స్కూలు కాంప్లెక్స్ సెంటర్ రివ్యూ మీటింగ్ ల్లో నమూనా
4. బోధన / డెమానిస్ట్రేషన్ పాఠాలు చెప్పడం
5. SCRPలు తాము పరిశీలించిన అంశాలన్నింటిని క్రోడీకరిస్తూ ఒక నివేదికను తయారు చేసి సంబంధిత స్కూలు కాంప్లెక్స్,పే సెంటర్ ప్రధానోపాధ్యయులకు మరియు PMRC కార్యాలయమునకు సమర్పించాలి. తద్వారా స్కూలు కాంప్లెక్స్ లో అవసరమైన మెరుగుదల కార్యక్రమాలు చేపట్టబడతాయి.

6. అన్ని GP స్కూళ్లలో కనీస అకడమిక్ ప్రోగ్రామ్ (MAP) యొక్క పురోగతిని నివేదించడం

- వార్షిక ప్రణాళిక ప్రకారం పాఠ్యాంశాలు మరియు సహ పాఠ్యాంశాలు సిలబస్ పూర్తయ్యేలా చూడటం
- ఎఫ్ ఎలు మరియు ఎస్ ఎల ద్వారా నిరంతర సమగ్ర మూల్యాంకనం చేయడం
- తక్కువ స్థాయి సామర్థ్యం గల అభ్యాసకులను / వెనుక బడిన విద్యార్థులను గుర్తించడం మరియు వారి కొరకు ప్రత్యేక శిక్షణా తరుగతులను నిర్వహించేలా కార్యాచరణ రూపొందించడం

**B. పాఠశాల వాతావరణం మెరుగుపరిచే విధులు (SCHOOL ENVIRONMENT IMPROVEMENT FUNCTIONS):-**

1. ప్రతి సందర్శనకు 60 నిమిషాల సమయంను టీచర్ మరియు కమ్యూనిటీతో ఇంటరాక్షన్ కొరకు కేటాయించడం ద్వారా

- ఎస్ రోల్ మెంట్ డ్రైవ్ లు మరియు కలజాతాల ద్వారా 100% నమోదుపై నివేదికను తయారు చేయుట
- ఇన్సెంటివ్, ఇన్ పుట్ లు మరియు మిడ్ డే మీల్స్ కార్యక్రమం సకాలంలో అందించడం ద్వారా పిల్లల నిలుపుదలపై రిపోర్ట్ తయారు చేయుట
- స్కూలు సుందరికరణ, పరిసరాల పరిశుభ్రత, స్కూలు మౌలిక సదుపాయాల అభివృద్ధి పై నివేదిక తయారు చేయుట
- విద్యార్థుల health check-up పై నివేదిక తయారు చేయుట.

**C. సమాజ భాగస్వామ్యాన్ని పెంచే విధులు (COMMUNITY MOBILIZATION IMPROVEMENT FUNCTIONS):-**

తమ పరిధిలోని గిరిజన ఆవాసాలను సందర్శించేటప్పుడు, SCRP జిగువ పేర్కొన్న రిపోర్టులను సేకరించాలి

- స్కూలు మేనేజ్ మెంట్ కమిటీ! VIDAS/పొదుపు సంఘాలు/VS యొక్క పనితీరుపై రిపోర్ట్
- కమ్యునిటీ హెల్త్ వర్కర్స్ (CHW) పనితీరుపై రిపోర్ట్
- VIDA యొక్క గుర్తించబడ్డ కమ్యూనిటీ నిర్మాణం యొక్క వినియోగం/నిర్వహణపై రిపోర్ట్

**ముగింపు:-**

PMRC సిబందికి ACMO నాయకుడు, ACMO బిన్న కోణాలలో నాయకత్వం వహిస్తారు. అవి ఒకదానితో ఒకటి ముడిపడి ఉంటయి. విద్యా పరంగా గిరిజన సంక్షేమ శాఖ ఆశించిన ఫలితాలను సాధించేలా మిగత బృంద సభ్యులు వారికి సహాయ సహకారాలు అందిస్తూ ముందుకెళ్ళలి.

# 3. కమ్యూనిటీ మొబిలైజేషన్

**ఆలోంచి స్పందించండి:-**

- మీరు "కమ్యూనిటీ" అనే పదం గురించి ఆలోచించినప్పుడు లేదా విన్నప్పుడు మీ మదిలో మొదట ఏమి వస్తుంది.
- పాఠశాల విద్యలో కమ్యునిటీ మోబిలైజషన్ ప్రాముఖ్యత ఉన్నదా? దిని పై మీ అభిప్రాయాన్ని చెప్పండి.

**అభ్యాసన లక్ష్యాలు (LEARNINGOBJECTIVES):-**

ఈ యూనిట్ నందు కింది అభ్యాసన లక్ష్యాలను సాధించగలరు......

- స్కూలు వ్యవస్థలో కమ్యూనిటీ యాజమాన్యం మరియు భాగస్వామ్యం యొక్క భావన మరియు ప్రాముఖ్యతను అర్థం చేసుకోగలరు.
- పాఠశాల వ్యవస్థలో ప్రముఖ పాత్ర పోషించే వివిధ కమ్యూనిటీలను గుర్తించగలుగుతారు.
- పాఠశాల వ్యవస్థ కొరకు కమ్యూనిటీ మొబిలైజేషన్ మరియు కమ్యూనిటీ వనరులను ఉపయోగించడానికి ఉదాహరణలు ఇవ్వగలరు.
- మీ పాఠశాలకు అవరసమగు నేపథ్యంలో కొన్ని కమ్యూనిటీ మొబిలైజేషన్ కార్యకలాపాలను సూచించగలరు.
- కమ్యూనిటీలను సమీకరించడంలో కమ్యూనిటీ మొబిలైజర్ యొక్క పాత్రను గుర్తించగలరు
- కమ్యూనిటీ మొబిలైజేషన్ కు అవసరమగు లక్షణాలు మరియు నైపుణ్యాలను గుర్తించగలుగుతారు.

**పరిచయం (INTRODUCTION):-**

**కమ్యూనిటీ** అనగా! మానవ మరియు మానవేతర వనరులను కలిసి సుస్థిర అభివృద్ధిని సాధించడంలో చేపట్టే అభివృద్ధి కార్యక్రమాల ప్రయత్నం అని చెప్పవచ్చు.

**కమ్యూనిటీ మొబిలైజేషన్** అనేది ఒక కమ్యూనిటీ ద్వారా లేదా ఇతరుల చర్య ద్వారా ప్రేరేపించబడే ప్రక్రియ, ఇది సమాజం యొక్క మొత్తం జీవన ప్రమాణాన్ని పెంపొందించడం కొరకు, ఆరోగ్యం, పరిశుభ్రత మరియు విద్యా స్థాయిలను మెరుగుపరచడం కొరకు ఒక స్థిరమైన ప్రాతిపదికపై కమ్యూనిటీ యొక్క వ్యక్తులు, గ్రూపులు, మరియు సంస్థల భాగస్వామ్యం ద్వారా రూపొందించించిన ప్రణాళికలను అమలు చేస్తుంది. ఒక గ్రూపు వ్యక్తులు తమ విభేదాలను, అవరోధాలను అధిగమించి, సమానమైన రీతిలో నిర్ణయాలు తీసుకునే విధంగా ఒక ప్రక్రియను సులభతరం చేయడానికి దోహదపడుతుంది. మరోవిధంగా చెప్పాలంటే, ఎవరు, ఏమి, మరియు ఏవిధంగా నిర్ణయించబడాలనే విషయాన్ని నిర్ణయించడానికి మరియు ప్రతి ఒక్కరూ తమ జీవితాలను ప్రభావితం చేసే నిర్ణయాలలో పాల్గొనేందుకు ఒక అవకాశం కల్పించే ఒక ప్రక్రియగా దీనిని చూడవచ్చు.

"కమ్యూనిటీ మొబిలైజేషన్ (సమాజ సమీకరణ)" అనేది అభివృద్ధి రంగంలో తరచుగా ఉపయోగించే పదం. ఇటీవల, కమ్యూనిటీ మొబిలైజేషన్ అనేది విద్యా, ఆరోగ్యం, పరిశుభ్రత, జనాభా, కాలుష్యం మరియు లింగ పక్షపాతం వంటి ప్రాథమిక సమస్యలను వ్యవహరించడంలో, ఒక విలువైన, ప్రభావవంతమైన మరియు సమర్థవంతమైన భావనను కలిగి ఉన్నది అని చూడబడుతుంది.

సమాజంలో సామాజిక, ఆర్థిక అసమానతలను రూపుమాపడానికి విద్యా ఒకటే ఆయుధమని మానందరికి తెలుసు. సమాజమును పాఠశాల వ్యవస్థతో అనుసంధానము చేయడము ద్వారా విద్యా పాలసీల యొక్క ప్రాముఖ్యత మరియు పాలసీ నిబంధనలను కూడా తెలుసుకొని ఒక సంస్థ యొక్క లక్ష్యాలను సాధించడంలో ఎంతగానో దోహదపడుతుంది. అందుకని, పాఠశాల విద్యాభివృద్ధిలో కమ్యూనిటీని ఒక వనరుగాగుర్తించడం మరియు భాగస్వామ్యం చేయడం ఎంతో అవసరం.

ఈ శిక్షణా అంశములో కమ్యూనిటీ భాగస్వామ్యం యొక్క ప్రాముఖ్యతను తెలియజేస్తుంది మరియు కమ్యూనిటీ మొబిలైజేషన్ కొరకు వివిధ వ్యూహాలను పొందుపరచడం, ప్రతిపాదించడం జరుగుతుంది. దీనియందు పాఠశాల వ్యవస్థతో సంబంధం ఉన్న వివిధ కమ్యూనిటీ

భాగస్వామ్యల ప్రాముఖ్యతను తెలపడానికి వివిధ కార్యకలాపాలను మరియు ఉదాహరణలను వివరించడం జరుగుతుంది. ఈ యూనిట్ లో ఇవ్వబడ్డ ఉదాహరణలు/కేస్ స్టడీలు కమ్యూనిటీలను స్కూలు వ్యవస్థలో సమన్వయ పరిచే ఒక సమర్ధవంతమైన వనరుగా సూచిస్తుంది. మరిముఖ్యంగా, కమ్యూనిటీలను సమీకరించడానికి ఒక సంధాతగా కమ్యూనిటీ మొబిలైజర్ గా మీ పాత్ర మరియు "టీచర్" పాత్ర యొక్క అవసరం మరియు ప్రాముఖ్యతను ఈ యూనిట్ తెలియజేస్తుంది మరియు విద్యార్థుల ప్రాథమిక లక్ష్యాన్ని సాధించడంలో కమ్యూనిటీ యొక్క ప్రయోజనాలను తెలియజేస్తుంది.

## కమ్యూనిటీ మొబిలైజేషన్ భావన మరియు ప్రాముఖ్యత (Meaning & Importance Community Mobilization):-

దిగువ ఇవ్వబడ్డ సందర్భాలలో రెండు స్కూళ్ల యొక్క కథను వివరించడం ద్వారా కమ్యూనిటీ మొబిలైజేషన్ మరియు యాజమాన్యత యొక్క భావన మరియు ప్రాముఖ్యతను మనం అర్థం చేసుకుందాం.

**సందర్భం*1:* "రెండు పాఠశాలల కథ"**

నేను ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడని. నేను స్కూలులో కొత్తగా డ్యూటీలో చేరాల్సి ఉంది. నేను స్కూల్ ఉండే ఆవాసమునకు కొత్త, అందువల్ల స్కూలుకు చేరుకోవడానికి మార్గమును చెప్పవలసినదిగా చుట్టుపక్కల ఉండే వ్యక్తులను అడగడానికి నేను ప్రయత్నించాను.

***case1:***-నేను నా పాఠశాలను చేరుకోవడానికి చుట్టూ ఉన్న వ్యక్తులను అడిగాను. కానీ, వారు నన్ను ఏమి అర్థం కానట్టు ఎగాదిగా చూసారు.

చివరికి చాలా శ్రమకూర్చి, నేను వెతుకుతున్న పాఠశాలకు చేరుకున్నాను.

***case 2*:**-నేను నా పాఠశాలను చేరుకోవడానికి చుట్టూ ఉన్న వ్యక్తులను అడిగాను. వారిలో ఒకరు పక్కనున్న మరో వ్యక్తిని పిలిచి ,"మీ పక్కింటి అమ్మాయి చదివే స్కూలు ఎక్కడ ఉందో తెలుసా?" అని అడిగాడు. మరో వ్యక్తి సమాధానం ఇస్తూ, "అవును, పక్కింటి అమ్మాయి వాళ్ళ నాన్న ఆమెను డ్రాప్ చేయకపోతే, నిన్న నేను తననుస్కూలుకు డ్రాప్ చేసాను" అని బదులిచ్చాడు. ఆ వ్యక్తి నన్ను స్కూలు వెళ్ళే మార్గమును చెప్పాడు. నేను స్కూలువద్దకు చేరుకునేకొద్దీ, నేను సరైన దిశలో వెళుతున్నానా? లేదా? అని తెలుసుకోవడానికి ఆ స్కూలు ఆవాసముగురించి నేను ఎంక్వైరీ చేస్తూ వెళ్ళాను. స్కూలు ఎక్కడ ఉన్నదనే విషయం గురించి అడిగినప్పుడుఆస్కూలుకు దగ్గరగా ఉన్న ఇళ్లలో నివసించే ప్రజలు"ఓహ్! మా పిల్లలు చదువుకునే మా స్కూలు ఈ రోడ్డు మీద ఉంది" అని చెప్పారు. వారికి కృతజ్ఞతలు చెప్పి నా గమ్యస్థానానికి చేరుకున్నాను.

**పైసందర్భాల నుండి దిగువ తెలిపిన అంశాలను గమనించండి:**

*In case - 1:* ప్రజలకు స్కూలు గురించి తెలియదు లేదా స్కూలు గురించి తెలుసుకునేంత నిమగ్నం కాలేదు, అందువల్ల టీచర్ కు గైడ్ చేయడం జరగలేదు. టీచర్ లేదా టీచర్ కు సాయం చేయమని ఇతర వ్యక్తులను అడగడానికి ఎవరూ ప్రయత్నించలేదు లేదా వ్యక్తులు ఒకరితో ఒకరు సంప్రదింపులు జరపలేదు.

*In case - 2*:- ప్రజలు పాఠశాలను "వారి పాఠశాల" అని పిలిచారు. అక్కడ చదువుకున్న తమ పిల్లలు గా కూడా గుర్తించారు. ఒక విషయాన్ని పరిష్కరించడం కొరకు వ్యక్తులు ఒకరినొకరు సమన్వయంచేసుకున్నారు (ఈ సందర్భంలో టీచర్ కు స్కూలు చేరుకోవడానికి మార్గ నిర్దేశనం ఇవ్వడం జరిగింది). అలాగే! అవసరం వచ్చినప్పుడు పక్కింటి పిల్లలని స్కూల్లో డ్రాప్ చేయడంలో సహాయం, సహకారం కూడా అందించడం జరిగింది.

**మీరు పైన చదివిన దాని ఆధారంగా దిగువ ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వండి:**

1. ప్రజలు పరస్పరం సహకరించుకోగల సమాజాన్ని ఏ సందర్భంలో ఉందని మీరు భావిస్తున్నారు?

   …………………….....……………………………………………………..

2. వనరుల యాజమాన్యతను చూపించడం మరియు దానిని నిర్వహించడం కొరకు వ్యక్తులు కలిసి వచ్చే కమ్యూనిటీని వ్యక్త పరిచే సందర్భం ఏది?

   …………………….....……………………………………………………..

ఇక్కడ సమాజంలో అత్యంత విలువైన వనరు ప్రజలు అని గమనించండి మరియు స్వయం సమృద్ధి, స్వాలంబన అభివృద్ధికి సమాజ ప్రజల మధ్య సహకారం కూడాఎంతో కీలకం.

అందుబాటులో ఉన్న వనరులను గుర్తించి, వాటిని వినియోగించుకోవడం, దానికి అనుగుణంగా ప్రణాళిక రూపొందించుకోవడంలో కమ్యూనిటీ పాత్ర ఉంటుంది. స్థానిక స్వయం పాలన యంత్రాంగం ఉన్న చోట, స్థానిక ప్రజలే స్థానిక స్థాయిలో ముఖ్యమైన నిర్ణయాలు తీసుకుంటారు. సమాజాభివృద్ధికి ఇది అత్యుత్తమ మార్గం. ఎక్కడ ప్రజలు ప్రణాళికలు చేసి, ఆ ప్రణాళికల ప్రకారం పనులు చేస్తారో, దానినే **కమ్యూనిటీ మొబిలైజేషన్** అని అంటారు. తమ సమాజాన్ని, వారి జీవితాలను మార్చే బాధ్యత కూడా వారిదే.

ఈ విధంగా కమ్యూనిటీ మొబిలైజేషన్ అనేది ఒక సామర్థ్యాని నిర్మించే ప్రక్రియ, దీని ద్వారా వ్యక్తులు, గ్రూపులు లేదా సంస్థలు తమ స్వంత చొరవ లేదా ఇతరుల ద్వారా ప్రేరేపించబడ్డ లేదా వారి అభివృద్ధి కొరకు పాల్గొనే మరియు స్థిరమైన ప్రాతిపదికన కార్యకలాపాల ప్రణాళికను చేయడం మరియు మదింపు చేయడం జరుగుతుంది.

## కమ్యూనిటీ మొబిలైజేషన్ ఎందుకు ముఖ్యమైనది? (WHY IS COMMUNITY MOBILIZATION IMPORTANT?):-

ఏదైనా కార్యక్రమం విజయవంతం కావడానికి కమ్యూనిటీ మొబిలైజేషన్ ఎంతో ముఖ్యమైనది, ఎందుకంటే,..

- వినూత్న కార్యక్రమాల ఆవశ్యకతను తెలియ జేస్తుంది
- వినూత్న కార్యక్రమాల సమర్థతను పెంపొందించడంలో దోహదపడుతుంది
- పాఠశాల వ్యవస్థకు అదనపు వనరుగా ఉపయోగపడుతుంది
- విద్యపై ప్రభావం చూపించే అంతర్లీన సమస్యలను పరిష్కరించడంలో, లింగ అసమానతలను తొలగించడంలో మరియు బాలికల విద్యను పెంపొందించడంలో దోహదపడుతుంది
- సమగ్ర మరియు సుస్థిర అభివృధిలో సహాయపడుతుంది

## మొబిలైజేషన్ ప్రక్రియలో ఇమిడి ఉన్న సమస్యలు:- (COMMUNITY MOBILIZATION: TASKS INVOLVED):-

మీరు కమ్యూనిటీ మొబిలైజేషన్ భావన, అర్థం మరియు ప్రాముఖ్యత గురించి కొంత అవగాహన ఏర్పరచుకొని ఉన్నారు. మొబిలైజేషన్ ప్రక్రియలో ఇమిడి ఉన్న సమస్యలను (Tasks) మనం ఇప్పుడు అర్థం చేసుకుందాం. దీనిని దిగువ మరో సందర్భంతో అర్థం చేసుకుందాం.

**సందర్భం2:** ఒక **ఉపాధ్యాయుడు 5వ తరగతికి** గణిత పరీక్ష నిర్వహించాడు. గణిత పరీక్షల్లో సగం మంది ఉత్తీర్ణత సాధించలేకపోయారు. పరీక్షలో ఉత్తీర్ణులైన పిల్లల్లో అత్యధికులు బోర్డర్ లైన్ కేటగిరీలో నే ఉన్నారు. టీచర్ చాలా నిరుత్సాహపడ్డారు. పిల్లలు నేర్చుకునేలా చూడాలని టీచర్ పట్టుదలగా ఉన్నారు. ప్రతి పిల్లవాడి పనితీరు గురించి, ముఖ్యంగా మంచి మార్కులు పొందని పిల్లలు (ఈ సందర్భంలో దాదాపు క్లాసుమొత్తం) గురించి చర్చించాలనుకున్నారు, అయితే ఇది చాలా సమయం తీసుకుంటుంది, ఇది కేటాయించిన సిలబస్ ను పూర్తి చేయడం సాధ్యం కాదు. అందుకోసం టీచర్ క్లాసులో "మీరు టెస్ట్ లో ఎలా రాసారని అనుకుంటున్నారో నిజాయితీగా ప్రతి ఒక్కరూ Good, average, Poor, Verypoor లలో ఏదో ఒకటి మీ పని తీరుకు రేటింగ్ రాయాలని చెప్పారు మరియు అందుకు గల ఒక కారణాన్ని ఇవ్వమని అడిగారు.

విద్యార్థులందరు రాసిన వాటిని పరిశీలించడానికి ఉపాధ్యాయుడికి అదనపు పని అయినప్పటికీ, టీచర్ ఏదో విధంగా ఆ పని చేయగలిగాడు. విద్యార్థులు రాసిన వాటిలో కింది కారణాలు పరిశీలింపబడ్డాయి.

- బంధువుల వివాహానికి వెళ్ళడం
- స్థానిక పండుగలకు ఇంటికి వెళ్ళడం
- ఇంటి వద్ద వ్యవసాయంలో తల్లిదండ్రులకు సహాయం చేయడం
- అనారోగ్యం సమస్య
- సబ్జెక్ట్ అర్ధం కాకపోవడం
- చదివిన కూడా గుర్తుండకపోవడం
- తరగతికి గైర్హాజరు కావడం
- ఇతర కారణాలు

సరైన కారణం ఇవ్వలేక పోయినవారిని చిన్న చిన్న గ్రూపులుగా తీసుకొని మరియు అసలు కారణం చెప్పలేకపోయిన పిల్లలతో వ్యక్తిగతంగా కొంత మంది పిల్లలతో కలిసి ఉపాధ్యాయుడు విద్యార్థుల సమస్యలను లేవనెత్తడం జరిగింది. ఉపాధ్యాయుడు క్లాసులోపిల్లలసమస్యల గురించిచర్చించారు. పిల్లలుసాధారణంగాతమతోటివారిగురించిచాలావిశ్వసనీయమైనసమాచారం అందిస్తారు. కొన్ని క్లిష్టమైన సమస్యలను సమస్యలను తోటి ఉపాధ్యాయులతో చర్చించడం జరిగింది.

ఆ తర్వాత టీచర్ వివిధ సందర్భాల్లో తల్లిదండ్రులతో ఇంటరాక్ట్ అయ్యే అవకాశం దొరికినప్పుడల్లా ఈ విషయాన్ని వారితో చర్చించారు. క్లాసులో పిల్లలు మెరుగైన పనితీరు కనపరిచేందుకు గ్రూపులను ఏర్పాటు చేయడం, స్టడీ బడ్డీలను రూపొందించడం, Peer Learning ని ప్రోత్సహించడం ఉపాధ్యాయుడు చేయగలిగారు. చాలామంది పిల్లల తల్లిదండ్రులు అక్షరాస్యత లేని వారు. కావున,ఎక్కువ మంది విద్యార్థులు మొదటి తరం అభ్యసకులు కావడంతో, పేలవమైన ప్రదర్శన కనబరచిన విద్యార్థులను సహాయం చేయడానికి పాఠశాలలోని సీనియర్ విద్యార్థులను గుర్తించారు .ఆ తర్వాత మరో పరీక్ష జరిగే రోజు వచ్చింది! **ఇప్పుడు ఈ పరీక్షలో క్లాసు పనితీరు ఎలా ఉంటుందని మీరు భావిస్తున్నారు?** కొంత మంది పిల్లల పని తీరులో మెరుగుదల ఉండే అవకాశం ఉంది. నిరంతర కృషి, ప్రణాళికా బద్ధంగా ఉపాధ్యాయులు వ్యూహాలతో పనిచేస్తే మెరుగైన ఫలితాలు రావడానికి అవకాశాలు ఎక్కువ!

టీచర్ తీసుకున్న ఈ వ్యూహం అన్ని క్లాసులకు ఇది సాధ్యం కాకపోవచ్చు. టీచర్ తన వ్యూహాన్ని ఇతర తోటి ఉపాధ్యాయులతో చర్చించి, వారిలో కొంతమంది తమ సబ్జెక్టులకు అదే వ్యూహాన్ని ప్రోత్సహించారు మరియు ఉపయోగించుకున్నారు. తరువాత దీనిని ప్రిన్సిపాల్ తో జరిగినఒక సమావేశంలో అనదరు సిబ్బందితో చర్చించడం జరిగిందిమరియు పాఠశాల "ఉత్తమ అధ్యయన బడ్డీలను" గుర్తించిఒక వ్యవస్థను ప్రారంభించారు; "అత్యుత్తమ మరియు అత్యంత సహకార సీనియర్/సీనియర్ గ్రూపు," "అత్యంత సహకారమరియు గ్రహీత తల్లిదండ్రులు". ప్రతి వారం, సభలో అటువంటి వ్యక్తులు/ సమూహాలు చప్పట్లతో ప్రోత్సహించడం. తరువాత ప్రతి తరగతికి ఇటువంటి వ్యూహాలనే ఆవలంబించడం జరిగింది.

పై సందర్భంలో మనం ఒక విధమైన సమన్వయాన్ని కలిగి ఉండటం చూశాం మరియు అన్ని సందర్భంలో ఇది పరీక్షలో మెరుగైన పనితీరు యొక్క లక్ష్యాన్ని సాధించటానికి కారణమైంది. ఇప్పుడు సమాజ సమీకరణలో ఇమిడి ఉన్న కీలక సమస్యలను మనం ఇప్పుడు చూద్దాం మరియు పైన ఇవ్వబడ్డ సందర్భంలో వాటిని అర్థం చేసుకుందాం.

| మొబిలైజేషన్ ప్రక్రియలో ఇమిడి ఉన్న కీలక సమస్యలు | పైన పేర్కొన్న సందర్భంలో మొబిలైజర్/టీచర్ తీసుకున్న చర్యలు |
|---|---|
| మీ కమ్యూనిటీని మరియు సమస్య / విషయాన్ని గుర్తించడం | • పైన ఇవ్వబడ్డ సందర్భంలో మొబిలైజర్/టీచర్ "గణిత పరీక్షలో విద్యార్థుల పేలవమైన పనితీరు కనబరచడం" అనే సమస్యను గుర్తించడం.<br>• మొబిలైజర్/టీచర్ వివిధ కమ్యూనిటీలను గుర్తించడం మరియు ఇంటరాక్ట్ అవ్వడం/సమన్వయం చేయడం:<br>o విద్యార్థులు (తరగతిలోని వివిధ స్థాయి విద్యార్థులు, సీనియర్ విద్యార్థులు)<br>o టీచర్లు- సహోద్యోగులు మరియు సీనియర్ టీచర్లు, తల్లిదండ్రులు<br>o Superiors- ACMOs/GCDOs/ఎస్‌సిఆర్‌పిలు /ప్రిన్సిపాల్స్ |
| కమ్యూనిటీలో లభ్యం అయ్యే వనరులను గుర్తించడం | • పైన పేర్కొన్న సందర్భంలో మొబిలైజర్/ టీచర్ దిగువ వనరులను గుర్తించాడు:<br>**విద్యార్థులు***(Students):*<br>• సమవయస్కుల / తోటివిద్యార్థులు మధ్య అభ్యసనం కొరకు (PeerLearning) మెరుగైన పనితీరు కనబర్చిన విద్యార్థులను వనరుగా గుర్తించబడ్డారు.<br>• పేలవమైన ప్రదర్శన కనబరచిన విద్యార్థుల సమాచారాన్ని సేకరించడానికి మెరుగైన పనితీరు కనబర్చిన విద్యార్థులను కూడా ఒక వనరుగా గుర్తించబడ్డారు.<br>• పేలవమైన ప్రదర్శన కనబరచిన విద్యార్థులను సహాయం చేయడానికి సీనియర్ విద్యార్థులు కూడా ఒక వనరుగా గుర్తించబడ్డారు.<br>**ఉపాధ్యాయుడు** (*Teachers):*<br>• పేలవమైన ప్రదర్శన కనబరచిన విద్యార్థుల కొరకు అభ్యసన ప్రణాళికల గురించి చర్చించడానికి సీనియర్ టీచర్లను ఒక వనరుగా గుర్తించారు.<br>• గణిత సబ్జెక్టుల్లో పేలవమైన ప్రదర్శన కనబరచిన విద్యార్థుల యొక్క పనితీరు మరియు వారి బ్యాక్ గ్రౌండ్ పై ఫీడ్ బ్యాక్ అందించడం కొరకు ఇతర సబ్జెక్ట్ టీచర్లను ఒక వనరుగా పరిగణించారు.<br>**తల్లిదండ్రులను/కుటుంబ సభ్యులను** (*Parents/Family Members):*<br>సాధ్యమైనంత వరకు ఇంటి వద్ద ఎలాంటి అకడమిక్ లేదా పర్యావరణ మద్దతులేని పేలవమైన ప్రదర్శన కలిగిన మొదటి తరం అభ్యాసకులకు మద్దతుగా వ్యవహరించడానికి తల్లిదండ్రులను/కుటుంబ సభ్యులను/గ్రామంలో చదువుకున్న విద్యార్థులను ఒక వనరుగా పరిగణించబడ్డారు.<br>*Superiors:*<br>"మంచి కృషి చేసేవారిని" గుర్తుంచి ప్రోత్సహించడానికి మరియు ప్రణాళికలు అమలు చేయడానికి ACMOs/GCDOs/ఎస్‌సిఆర్‌పిలు /ప్రిన్సిపాల్స్ ఒక వనరుగా గుర్తించడం. ఇది ఇతరులకు ప్రేరణగా కూడా ఉపయోగపడింది. |
| కమ్యూనిటీ సభ్యుల మధ్య చర్చలు చేయడం ద్వారా కమ్యూనిటీ ఆర్గనైజేషన్ లను బలోపేతం చేయడం | వివిధ సందర్భాల్లో విద్యార్థులతో, టీచర్లుతో మరియు తల్లిదండ్రులతో చర్చలు కొనసాగించారు. అధ్యయన కేంద్రాలను ఏర్పాటు చేయడం మరియు పేలవమైన ప్రదర్శన కనబరచిన విద్యార్థులను సహాయం చేయడానికి సీనియర్ విద్యార్థులు కేటాయింపు; ఇతర సబ్జెక్టుల్లో వ్యూహం యొక్క ఉపయోగం; ఒక నమూనాను సృష్టించడం, అటువంటి నిర్మాణాలను ప్రోత్సహించడం మరియు వాటి పనితీరును గుర్తించడం ద్వారా ఒక బలమైన వాతావరణాన్ని సృష్టించడానికి దోహదపడింది. |

| | |
|---|---|
| వ్యక్తులు తమ స్వంత మరియు వారి కమ్యూనిటీ యొక్క అవసరాలను పరిష్కరించడానికి స్వయం సాధికారత కల్పించే వాతావరణాన్ని సృష్టించడం | మొబిలైజర్ /టీచర్ యొక్క వ్యూహంలో భాగంగా, విద్యార్థుల పనితీరుకు రేటింగ్ ఇవ్వాలని మరియు దానికి గలకారణం ఇవ్వాలని విద్యార్థులకు చెప్పడం, ఇది వారి అవసరాలను సాధికారికంగా మరియు అవగాహన కల్పించే ఒక మార్గంగా భావించబడుతుంది.<br>ఇతర ఉపాధ్యాయులతో జరిపిన చర్చలు కూడా విద్యార్థుల తక్కువ అభ్యసన స్థాయిల సమస్యను పరిష్కరించడానికి ఉమ్మడి చొరవ మరియు సాధికారత భావనను సృష్టించాయి. |
| కమ్యూనిటీ భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడం | కమ్యూనిటీ వనరులను గుర్తించడం మరియు వివిధ కమ్యూనిటీ సభ్యులు ఇమిడి ఉన్న ఈ వనరులను ఉపయోగించుకోవడం కొరకు ఒక వ్యూహాన్ని చర్చించడం ద్వారా కమ్యూనిటీ పాల్గొనడం మరియు యాజమాన్యత కు భరోసా కల్పించబడింది |
| కమ్యూనిటీ సభ్యులతో కలిసి పనిచేయడం | సమస్యను అర్థం చేసుకోవడానికి విద్యార్థి గ్రూపులతోమరియు టీచర్లతోచర్చ అనేది సమస్యను పరిష్కరించడానికి ఒక వ్యూహాన్ని రూపొందించడంలో సహాయపడింది. అలాగే, ప్రతి ఒక్కరూ మద్దతు ఇచ్చే ఒక నమూనాను రూపొందించడంలో సహాయపడింది. సమస్య పరిష్కారం విజయవంతం కావడానికిసమాజభాగస్వామ్యం కారణం కావచ్చు. |
| విభిన్న వ్యూహాలు మరియు అప్రోచ్ లను అభివృద్ధి చేయడం కొరకు సృజనాత్మక సామర్థ్యం గల కమ్యూనిటీలను గుర్తించడం మరియు మద్దతు ఇవ్వడం ద్వారా బాహ్య వనరులతో కమ్యూనిటీలను అనుసంధానం చేయడంలో సహాయపడటం | ఉత్తమ "అధ్యయన బడ్డీలు"ను ఏర్పరచడం; "సీనియర్" మరియు "తల్లిదండ్రులు" సృజనాత్మక బృందాలకు ప్రోత్సాహం ఇవ్వడం, మరియు విద్యార్థులకు విద్యాపరమైన మద్దతును అందించడానికి మరిన్ని చర్యలను ఆవిష్కరించడానికి ఇతరులను ప్రేరేపించడం<br>రెగ్యులర్ స్కూలు సిస్టమ్ లో టీచర్ గా, తల్లిదండ్రులు బడి బయట విద్యార్థులతో అనుసంధానం అయ్యేవిధంగా చేసిన చర్యలు (పొరుగువారి 'పిల్లలకు సహాయపడే సామర్థ్యం కలిగిన తల్లిదండ్రుల యొక్క వ్యవస్థ ఏర్పడటం) విద్యార్థి కమ్యూనిటీని(స్కూలు లోపల) తల్లిదండ్రులతో అనుసంధానం చేయడం కొరకు ఒక సాయంగా చూడవచ్చు.<br>అయితే, బాహ్య అనుసంధానం అనేది చాలా సున్నితమైన అంశం, ఐనప్పటికీఇది సాధ్యం. ఈ యూనిట్ యొక్క తరువాత సెక్షన్ ల్లో కమ్యూనిటీ మొబిలైజేషన్ ఇమిడి ఉన్న వాస్తవ కేస్ స్టడీల్లో అటువంటి లింకేజిలను మీరు గుర్తించగలరు. |
| కమ్యూనిటీలతో పనిచేయడానికి తగినంత సమయం కేటాయించండం లేదా వారితో పనిచేసే భాగస్వామితో పనిచేయడం | స్కూలు వ్యవస్థలో వివిధ బాధ్యతలను ఒక ఉపాధ్యాయుడిగా పని చేయాల్సి ఉంటుంది. కానీ,టీచర్ కు చాలా తక్కువగా లభ్యం అయ్యే వనరు సమయం. పై సందర్భంలో టీచర్సర్దుబాట్లు చేశాడు మరియు భాగస్వాములతో సమయాన్ని ఉంచడానికి ప్రయత్నించాడు. కానీ, ఒకసమాజ సమన్వయకర్త/కమ్యూనిటీ మోబిలైజర్ సమాజ భాగస్వామ్యం పై ఎక్కువ సమయం దృష్టి సారించడానికిఅవకాశం ఉండవచ్చు. |
| భాగస్వాములందరినిమగ్నత చేయడం | |

**గమనిక:** పైన ఇవ్వబడ్డ సందర్భం -2 "ఒక సంబంధిత టీచర్" మరియు కమ్యూనిటీ మొబిలైజేషన్ లో ఇమిడి ఉన్న సమస్యలపై చర్చ అనేది టీచర్ కు ఉన్న పరిమిత మైన తక్షణ వాతావరణంలో పరిష్కరించబడింది. తరువాత ఇవ్వబడ్డ ఈ యూనిట్ లోని ఇతర విభాగాల్లో, ఈ పనులను విశాల కోణంలో గుర్తించడానికి మీకు అవకాశం కల్పించబడింది.

ఇవ్వబడ్డ సందర్భంలో వివిధ కమ్యూనిటీ మొబిలైజేషన్ సమస్యల గురించి మీరు ఇప్పుడు చదివారు మరియు దిగువ ప్రశ్నలకు సమాధానం ఇవ్వండి.:

**మీ పురోగతిని మదింపు చేసుకోండి:-**

1. మీ అభిప్రాయం ప్రకారం, మీ స్కూలులో అటువంటి వ్యూహం (పైన వివరించిన విధంగా) ఉన్నట్లయితే, పిల్లల యొక్క ఫలితాలు ఏమి జరుగుతాయని మీరు భావిస్తున్నారు?

----------------------.....----------------------------------------------------------..

----------------------.....----------------------------------------------------------..

2. టీచర్ అలాంటి ప్రయత్నం చేయకపోతే ఏమి జరిగివుంటుందని మీరు భావిస్తున్నారు?

----------------------.....----------------------------------------------------------..

----------------------.....----------------------------------------------------------..

3. ఇతర టీచర్లు, తల్లిదండ్రులు లేదా ఇతర విద్యార్థులు ప్రమేయం లేకుండా వారి ఫలితాలను మెరుగుపరచడమే ఏకైక వ్యూహంగా ఒక ఉపాధ్యాయుడు వ్యక్తిగతంగా విద్యార్థులకు మద్దతు ఇవ్వడానికి ప్రయత్నించగలడం సాధ్యమేనని మీరు భావిస్తున్నారా?

……………………….....…………………………………………………..

……………………….....………………………………………………

## కమ్యూనిటీ మోబిలైజర్ యొక్క పాత్ర మరియు నైపుణ్యాలు (COMMUNITY MOBILIZER: ROLE AND SKILLS):-

పై సెక్షన్ ల్లో కమ్యూనిటీ మొబిలైజేషన్ ప్రక్రియ మరియు ప్రక్రియలో ఇమిడి ఉండే సమస్యల గురించి మనం అర్థం చేసుకున్నాం. ఇప్పుడు సమాజ భాగస్వామ్యంలో కమ్యూనిటీ మొబిలైజర్ యొక్క పాత్ర మరియు ఉండవలసిన నైపుణ్యాల గురించి తెలుసుకుందాం.

కమ్యూనిటీకి ఒక ఉమ్మడి లక్ష్యాన్ని సాధించడం కొరకు వాతావరణాన్ని సృష్టించడానికి కమ్యూనిటీ మోబిలైజర్ ఒక ఉత్ప్రేరకంగా ఉంటారు. ఒక కమ్యూనిటీ మోబిలైజర్ కింది లక్షణాలను / బాధ్యతలను కలిగి ఉంటారు.

- సమాజ భాగస్వామ్యాలను ఒకచోటికి తీసుకురావడం
- సమాజ భాగస్వామ్యులా మధ్య నమ్మకాన్ని పెంపొందించడం
- కమ్యునిటీలో పాల్గొనే వారిని ప్రోత్సహించడం
- చర్చ మరియు నిర్ణయాలు తీసుకోవడానికి ఆవకశాలను కల్పించడం
- పనులు సజావుగా సాగేందుకు సహాయపడటం
- కమ్యూనిటీ మొబిలైజేషన్ ప్రక్రియలో సహాయపడటం

**ఒక కమ్యూనిటీ మోబిలైజర్ కలిగి ఉండే ముఖ్యమైన వైఖరులు, నైపుణ్యాలు మరియు జ్ఞానాన్ని పరిశీలిద్దాం!**

| | |
|---|---|
| వైఖరి (Attitude) | • పరిస్థితిని పరిశీలించడానికి సుముఖత<br>• కమ్యునిటీ సభ్యులను గౌరవించాలి<br>• కమ్యూనిటీలోని విభిన్నఅంశాలను అవగాహనా చేకోగాలగాలి<br>• ప్రభావవంతమైన పని జరగడానికి కమ్యూనిటీసామర్థ్యము పై నమ్మకం కలిగి ఉండాలి<br>• స్వంత నిర్ణయాలను తీసుకోకుండా కమ్యునిటీ సభ్యులు చెప్పే వాటిని పరిశీలించాలి |
| నైపుణ్యం (Skills) | • మంచి భావప్రసార నైపుణ్యం (వినడం మరియు మాట్లాడం)<br>• కమ్యూనిటీలు తమ స్వంత విశ్లేషణ మరియు సమస్యా పరిష్కారాన్ని నిర్వహించడానికి దోహదపడే నైపుణ్యాలు<br>• నిర్ణయాలు తీసుకోవడంలో మరియు ప్లానింగ్ లో కమ్యూనిటీ యొక్క ప్రతి సభ్యుడు ప్రాతినిధ్యం అయ్యేటట్లు చూసే సామర్థ్యం |
| జ్ఞానం (Knowledge) | • కమ్యునిటీ మోబిలైజషన్ ప్రక్రియ గురించిమరియు దాని యొక్క మూలం గురించి పూర్తి పరిజ్ఞానం కలిగి ఉండాలి<br>• ప్రతి కమ్యునిటీ యొక్క నైతిక అంశాలను అర్థం చేసునే పరిజ్ఞానం ఉండాలి |

ఒక కమ్యూనిటీ మోబిలైజర్ కి పైన చెప్పిన **వైఖరులు, నైపుణ్యాలు మరియు జ్ఞానం** ఎంతో ముఖ్యం. ఎందుకంటే, కమ్యూనిటీ మోబిలైజర్ అనేది కమ్యూనిటీ భాగస్వామ్యాన్ని పెంపొందిస్తుంది, ఉమ్మడి లక్ష్యాన్ని సాధించడం కొరకు వనరులను సమీకరించే విధంగా చూస్తుంది.

కమ్యూనిటీ మోబిలైజర్ ఏమి చేయాలో మనం ఇప్పుడు గుర్తించాం మరియు బలమైన కమ్యూనిటీ మోబిలైజర్ కలిగి ఉండే లక్షణాలను కూడా అర్థం చేసుకున్నాం, మనం ఇప్పుడు కమ్యూనికేషన్ ప్రక్రియ గురించి మరియు మంచి కమ్యూనికేషన్ నైపుణ్యాల గురించి తెలుసుకుందాం.

**కమ్యూనిటీ మోబిలైజర్ కి భావ ప్రసార నైపుణ్యాలు కీలకం:-**

**భావప్రసారం అంటే ఏమిటి?**

- భావప్రసారం అంటే ఆలోచనలు, వాస్తవాలు, అభిప్రాయాలు, సమాచారం మరియు అవగాహనను పంచుకోవడం.
- పంపే వ్యక్తి సందేశాన్ని అందుకున్నప్పుడు మరియు పంపేవ్యక్తి ద్వారా అర్థం చేసుకోబడినప్పుడు, సమర్థవంతమైన కమ్యూనికేషన్ జరుగుతుంది.

**భావప్రసార ప్రక్రియ** (Communication Process):-

- పంపే వ్యక్తి ద్వారా అందించబడే సందేశం గ్రహించే వ్యక్తి సరిగ్గా అర్థం చేసుకున్నప్పుడు మరియు గ్రహించే వ్యక్తి నుండి పంపిన వ్యక్తికి ఫీడ్ బ్యాక్ అందించినప్పుడు మాత్రమే కమ్యూనికేషన్ ప్రక్రియ పూర్తవుతుంది.
- కమ్యూనికేషన్ ప్రక్రియలో దిగువ తెలిపిన అంశాలు ఉంటాయి:

  Sender, Receiver, Message, Channel and Medium, Feedback andNoise.

a. భావప్రసార ప్రక్రియ సందేశాకునితో / పంపే వ్యక్తితో **(Sender)** ప్రారంభం అవుతుంది. సందేశాన్ని పంపడానికి ముందు**,** పంపేవ్యక్తి గ్రహించే వ్యక్తి **(Receiver)** యొక్క దృష్టి కోణం నుంచి భావప్రరమును వ్యక్తం చేయాలి.

b. కమ్యూనికేషన్ ఉద్దేశించబడ్డ వ్యక్తి లేదా గ్రూపును **గ్రహించే వ్యక్తి (Receiver)**అని అంటారు.

c. **మధ్యమం (Medium/channel)**అనేది సందేశాన్ని తెలియజేయడానికి ఉపయోగించే ఒక సాధనం.

d. **Feedback** అనేది సందేశాన్ని అందుకున్న ప్పుడు గ్రహించే వ్యక్తి (Receiver) యొక్క ప్రతిస్పందన.

e. **Noise** అనేది సందేశం యొక్క స్పష్టత లేదా నాణ్యతను తగ్గించడం లేదా ఏదైనా అంతరాయం కలిగించేది. Noise అనేది భౌతికమైనది కావచ్చు (ఉదా. నిర్మాణ పని నుంచి వచ్చేది), సైకలాజికల్ గా ఉండవచ్చు (వినేవ్యక్తి మనస్సు దృష్టి మళ్లించినప్పుడు మరియు మాట్లాడేవ్యక్తి ఏమి చెబుతున్నాడో లేదా రాశాడో దానిపై అతడు దృష్టి సారించలేడు), శారీరకంగా కావచ్చు (స్పీకర్ లేదా శ్రోత కు శారీరక ఇబ్బంది ఉన్నప్పుడు, ఇది సమర్థవంతమైన కమ్యూనికేషన్ జరగదు. ఉదా: రిసీవర్ కు వినికిడి సమస్య ఉండవచ్చు.)లేదా సెమాంటిక్ కావచ్చు (రిసీవర్ అర్థం చేసుకోలేని పదాలను స్పీకర్ ఉపయోగించినప్పుడు జరుగుతుంది).

**భావ ప్రసారంలో వినడం యొక్క ప్రాముఖ్యత** *(*Importance of Listening in communication*)*:-

- యాక్టివ్ గా వినడం అంటే, మాట్లాడేవారి ఆలోచనలు, భావనలు మరియు అవసరాలను అర్థం చేసుకునే లక్ష్యంతో వినడం. మన జీవితాల్లో మనం నేర్చుకునే వాటిలో ప్రధాన భాగం మన వినికిడి నైపుణ్యాలపై ఆధారపడి ఉంటుంది.
- వినడం వల్ల ఒకరి ఆలోచనలు, అభిప్రాయాలు అర్థం చేసుకోవడానికి సహాయపడుతుంది.
- కొన్నిసార్లు ఒక వ్యక్తి ప్రత్యామ్నాయ ఆలోచన/సూచనను పరిగణనలోకి తీసుకునే ముందు కేవలం వినాల్సి ఉంటుంది మరియు ఆమోదించాల్సి ఉంటుంది.

f. ఒకవేళ మనం ఆ వ్యక్తి యొక్క ఆలోచనలు మరియు ఆలోచనలను చురుగ్గా విని, తరువాత మన సూచనలు/ప్రత్యామ్నాయాలను అందించినట్లయితే, అతడు/ఆమె వాటిని ఆమోదించే అవకాశం ఎక్కువగా ఉంటుంది.

గత విభాగాల్లో కమ్యూనిటీ మోబిలైజర్ కీలక లక్షణాల గురించి మీరు బాగా తెలుసుకున్నారు. ఈ లక్షణాల ఆధారంగా మీరు నేర్చుకున్న కొన్ని లక్షణాలను **సందర్భం – 2 "సంబంధిత ఉపాధ్యాయుడు"** లో చెప్పిన విధంగా మన ఉపాధ్యాయులలో మీరు గుర్తించగలరా? ఇప్పుడు మీరు సమన్వయ పరిచే విధంగా మీరు భావించే లక్షణాలను జాబితా చేయండి.

1. సందర్భం - 2లోని టీచర్ లో ఉండే లక్షణాలు?(*Scenario*-2):-

   ----------------------------------------------------------------------.......................

2. మీకు ఉన్న లక్షణాలు మిమ్మల్ని కమ్యూనిటీ మోబిలైజర్ ని చేస్తాయా? వాటిని తెలపండి.

   ----------------------------------------------------------------------.......................

## కేస్ స్టడీస్: కమ్యూనిటీ మొబిలైజేషన్ ఇమిడి ఉన్న విద్యా కార్యక్రమాలు:-

ఈ యూనిట్ లో ఇప్పటి వరకు కమ్యూనిటీ మొబిలైజేషన్ కు సంబంధించిన భావనలను మనం అర్థం చేసుకున్నాం, ప్రధానంగా స్కూలు లేదా ఒక తరగతి యొక్క బ్యాక్ డ్రాప్ తో టీచర్ తో నేరుగా జతచేయబడ్డ "మీరు" అనే భావనలను మనం అర్థం చేసుకున్నాం. విద్యారంగంలో సానుకూల ప్రభావం కనపరిచే కొన్ని విజయవంతమైన కమ్యూనిటీ మొబలైజేషన్ కార్యక్రమాల గురించి మనం ఇప్పుడు తెలుసుకుందాం!

### 1. SSA కార్యక్రమంలో కమ్యూనిటీ భాగస్వామ్యం మరియు సమీకరణ (COMMUNITY PARTICIPATION AND MOBILIZATION UNDER SSA):-

సర్వశిక్షా అభియాన్ (SSA) అనేది 6 నుంచి 14 సంవత్సరాల వయస్సు ఉన్న పిల్లలందరికీ ఉపయోగకరమైన మరియు అవసరమైన ప్రాథమిక విద్యను అందించడం కొరకు భారత ప్రభుత్వం చేత రూపొందించబడిన ఒక వినూత్న కార్యక్రమం. ఈ కార్యక్రమం సమాజాన్ని క్రమబద్ధంగా సమీకరించడం, భాగస్వాములను చేయడం మరియు వికేంద్రీకృత నిర్ణయాలు తీసుకునే సమర్థవంతమైన వ్యవస్థను రూపొందించడంలో అత్యంత ప్రాముఖ్యతను అందిస్తుంది. రాజ్యాంగం (డెబ్బై మూడవ మరియు డెబ్బై నాలుగవ సవరణ) చట్టం, 1992 యొక్క విజన్ కు అనుగుణంగా జాతీయ విద్యా విధానం (NPE) మరియు విద్యా వికేంద్రీకరణ నిర్వహణ కమిటీ యొక్క సిఫార్సులను దృష్టిలో పెట్టుకొని, DPEP (జిల్లా ప్రాథమిక విద్యా కార్యక్రమం) లో భాగంగాగ్రామ విద్యా కమిటీలు (VEC)ఏర్పాటు చేయబడ్డాయి / పునరుద్ధరించబడ్డాయి. ఈ ప్రక్రియ అన్ని స్కూలు సంబంధిత ఖర్చుల కొరకు కమ్యూనిటీ ఆధారిత సంస్థల ద్వారా నిధుల సేకరణ బలోపేతం చేయబడింది, వాస్తవానికి ఇది SSA యొక్క 50% కంటే ఎక్కువ నిధులను కలిగి ఉంది.

SSA లో భాగంగా కమ్యూనిటీ స్థాయి నిర్మాణాలు దాదాపు అన్ని రాష్ట్రాలు/కేంద్ర పాలిత ప్రాంతాలలో ఉంటాయి. అయితే, ఈ కమ్యూనిటీ స్థాయి నిర్మాణ క్రమం యొక్క సైజు, కాలపరిమితి మరియు దాని యొక్క సరళితో సహా రాష్ట్రాన్ని బట్టి మారుతుంది. విద్యార్థుల నమోదు, నిలుపుదల, బాలికా మరియు ఇతర ప్రతికూల వర్గాల విద్య, వివిధ గ్రాంట్లు మరియు నిర్మాణం యొక్క వినియోగం మరియు కార్యక్రమ లక్ష్యాలను సాధించడంలో సహాయపడటానికి కమ్యూనిటీ ఆధారిత పర్యవేక్షణను ఏర్పాటు చేశారు. ఈ కమ్యూనిటీ స్థాయి నిర్మాణాలు మైక్రో ప్లానింగ్ లో కీలక పాత్ర పోషిస్తాయి, మరి ముఖ్యంగా పాఠశాల అభివృద్ధి ప్రణాళికలో కీలక పాత్ర పోషిస్తాయి. స్థానిక అవసరాలు మరియు నిర్దిష్టతను పరిగణనలోకి తీసుకొని SSA లో భాగంగా ఈ కమ్యూనిటీలతో వార్షిక వర్క్ ప్లాన్ మరియు బడ్జెట్ ను పార్టిసిపేటరీ ప్లానింగ్ ప్రక్రియ ద్వారా తయారు చేయబడుతుంది మరియు తీసుకుంటారు.

వివిధ రాష్ట్రాల్లో SSA యందు వివిధ కమ్యూనిటీ మొబిలైజేషన్ కార్యక్రమాలు ప్లాన్ చేయబడ్డాయి. వాటిలో కొన్నింటిని దిగువ చూద్దాం:

1. *Mother Sammelan', 'Meena Week' and 'International Women day'* at school, cluster, block, district and state level to promote the girl child- Himachal Pradesh
2. *'Haat- Bazaar'*- Awareness campaigns about the Govt. scheme for women and children in **tribal areas** ofGujarat.
3. *'Literacy Campaign'* for illiterate mothers-Gujarat.
4. *Special enrolment drive* and *Jati Mahasabha* in **tribal pockets.**-Orissa
5. *Enrolment drive* for out of school children- WestBengal
6. *'Mukhyamatri Shiksha Sambal Maha- Abhiyan*- Campaign to improve the academic and infrastructural status of the education system-Rajasthan
7. *Bal Melas*- Himachal Pradesh, Uttaranchal, Rajasthan, Bihar, Jharkhand, Assam,Delhi
8. *Maa Beti Mela*- Uttaranchal, Madhya Pradesh,Gujarat
9. *Puppet shows*- Kerela,WB
10. *Kalajathas*- Uttaranchal, Rajasthan, Bihar,Manipur
11. *Street plays*- Kerela, Bihar, WB,Delhi
12. *School ChaloAbhiyan*-Uttaranchal

*13. Melas*

- Awareness ofSSA-Haryana
- Pravesh UtsavMela - MP
- Holi Mela - Gujarat
- School Melas - Kerela

**ACTVITIY –1**

మన రాష్ట్రంలో లేదా ఏదైనా ఇతర రాష్ట్రంలో మీకు తెలిసిన ఇతర SSA కమ్యూనిటీ మొబిలైజేషన్ కార్యకలాపాలు ఏవైనా ఉన్నాయా? ఒకవేళ అవును అయితే వాటిని పేర్కొనండి:

..............................................................................................

..............................................................................................

**ఇతర కార్యక్రమాలు:-**

- బడి బాట కార్యక్రమం
- 3Rs
- ABC
- Inspire

**TWD చేపట్టిన కొన్ని ముఖ్యమైన కార్యక్రమాలు:-**

- పునాది
- క్వెస్ట్
- భరత్ దర్శన్
- స్టార్ స్టూడెంట్ లెక్చర్
- చేయూత
- Summar camps
- SSC Special Camps ,...etc.

**2. సమాజ సమీకరణ - ప్రథమ్ యొక్క కీలక వ్యూహం (COMMUNITY MOBILIZATION – A VITAL STRATEGY OF PRATHAM):**

ప్రథమ్ అనే పేరుతో "ప్రతి పిల్లవాడు స్కూలులో మరియు బాగా నేర్చుకోవడం" అనే లక్ష్యంతో భారతదేశంలోని దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న పిల్లలకు నాణ్యమైన విద్యను అందించడం కొరకు పనిచేస్తున్న అతిపెద్ద ప్రభుత్వేతర సంస్థ. ముంబై నగరంలోని మురికివాడల్లో ఉన్న పిల్లలకు విద్యను అందించడానికి 1994లో దీనిని ఏర్పాటు చేశారు. అప్పటి నుండి, సంస్థ పరిధి మరియు భౌగోళిక కవరేజ్ రెండింటిలో వృద్ధి చెందింది మరియు దేశంలో 34 మిలియన్ల కంటే ఎక్కువ మంది పిల్లలకు నాణ్యమైన విద్యను అండిచడంలో ముఖ్య పాత్ర పోషించింది. వినూత్నమైనమొబిలైజేషన్టెక్నిక్లద్వారాకమ్యూనిటీపాల్గొనడంఅనేదిదీని యొక్కయొక్కప్రధాన అజెండా. ఈ సంస్థ ముంబై మురికివాడల్లో ప్రీస్కూల్ కార్యక్రమం నుండి ప్రారంభమైంది, స్థలాలను ఇవ్వమని కమ్యూనిటీని కోరడం ద్వారా అక్కడ స్థలం లేకపోవడం వంటి పరిమిత వనరుల సవాళ్ళను అధిగమించడంలో కమ్యూనిటీ నిమగ్నతకు అవకాశాలుగా మార్చారు. ప్రీస్కూల్స్ నుండి రెమిడియల్ అభ్యసన కార్యక్రమాల, బడి బయటి పిల్లల కోసం బ్రిడ్జ్ కోర్స్ లు, మరియు తక్కువ సమయంలో ఎలా చదవాలో పిల్లలకు బోధించడానికి ఒక సరళమైన పద్ధతిని అమలు చేస్తూ పాఠశాలలఅభివృద్ధిలో తోడ్పాటును అందించాయి.Testing Tool of Learning to Read విధానం యొక్క ఫలితంగా AnnualStatusofEducationReport దేశవ్యాప్త సర్వేకు దారినిచ్చింది. మనం పెద్ద సంఖ్యలో స్వచ్ఛంద సేవకులను సమకూర్చుకోగలిగాం కాబట్టి,2005 నుంచి ప్రతి సంవత్సరం దాదాపు 7,00,000 మంది పిల్లలు, 16,000 గ్రామాలు, 320,000 కుటుంబాలను సర్వే చేయడం సాధ్యమైంది. ప్రథమ్ యొక్క రీడ్ ఇండియా ప్రచారం ద్వారా పిల్లల అభ్యసన స్థాయిలో లోపాలనుగుర్తించడం మరియు దేశవ్యాప్తంగా 350,000 గ్రామాలకు ఏమి చేయాలనే విషయాన్ని తీసుకొచ్చింది.

వివిధ ప్రాజెక్ట్ ల్లో ప్రథమ్ ద్వారా చేపట్టబడ్డ కొన్ని కీలక కమ్యూనిటీ మొబిలైజేషన్ కార్యకలాపాలు దిగువ సంక్షిప్తీకరించబడ్డాయి:

- **మ్యాపింగ్:** ఈ కార్యక్రమం జరిగే ప్రాంతంలో లభ్యం అవుతున్న సదుపాయాలు, కమ్యూనిటీ ప్రొఫైల్ మరియు ఇతర వివరాల గురించి నివాసితులతో ఇంటరాక్షన్ అవ్వడానికి సందర్శించడం.
- **ఈ** కార్యక్రమం యొక్క లక్ష్యాన్ని స్పష్టం చేయడం కొరకు ప్రధాన్, ప్రముఖ సభ్యులు, VEC/SMC సభ్యులతో మీటింగ్ లు ఏర్పాటు చేయడం.
- **చిన్న గ్రూపులు/పెద్ద గ్రూపుల్లో మీటింగ్-** ఈ సమావేశాల యొక్క ప్రధాన లక్ష్యం ప్రథమ్ ప్రోగ్రామ్ గురించి కమ్యూనిటీతో పరిచయం మరియు ప్రాథమిక విద్య మరియు అభ్యసన స్థాయిల గురించి కమ్యూనిటీ లకు అవగాహన కల్పించడం. దీనిలో సాధారణంగా దిగువ పేర్కొన్న కొన్ని కార్యకలాపాలు చేర్చబడతాయి.

  a) On the spot ASER testing of children in Purva / Tola/ Mohalla. ఈ యాక్టివిటీ కమ్యూనిటీని కొంతమేరకు ఆకర్షిస్తుంది మరియు ఇది స్మాల్ గ్రూపు మీటింగ్ కు పునాది.

  b) స్పాట్ టెస్టింగ్ మీద కంపైల్ చేయబడ్డ డేటాను పంచుకోవడం మరియు సంభాషణ ప్రారంభించడం

  c) చిన్న గ్రూపు మీటింగ్ లో పిల్లలతో ప్రథమ్ యొక్క కార్యకలాపాల డెమానిస్ట్రేషన్ చేయడం
- Activities in Schools–ప్రథమ్ మరియు దాని యొక్క కార్యక్రమాన్ని హెడ్ మాస్టర్ కు సరిగ్గా పరిచయం చేయడం, స్కూళ్లతో సత్సంబంధాలు కలిగి ఉండటం మరియు మెటీరియల్ తో ప్రథమ్ కార్యకలాపాలను డెమానిస్ట్రేషన్ చేయడం.

**ACTIVITY -2**

మీ ప్రాంతంలో ప్రాథమిక విద్యలో భాగమైన ఏదైనా స్వచ్ఛంధ సంస్థ గురించి మీకు తెలుసా? మీ ఆవాసం లేదా స్కూలుకు దగ్గరల్లో ఉండే కమ్యూనిటీలో అటువంటి కార్యకలాపాల గురించి అడిగి తెలుసుకోండి. ఈ స్వచ్ఛంధ సంస్థ ద్వారా చేపట్టబడ్డ కమ్యూనిటీ మొబిలైజేషన్ కార్యకలాపాలను జాబితా చేయండి.

…………………………………………………………………………………

…………………………………………………………………………………

**కమ్యూనిటీ మోబిలైజర్ మరియు కమ్యునిటీ మోబిలైజషన్ (TEACHER AND COMMUNITY MOBILIZATION):-**

ఇప్పుడు మీరు కమ్యూనిటీ మొబిలైజేషన్ ప్రక్రియ, దాని ప్రాముఖ్యత మరియు అటువంటి ప్రక్రియలో ఇమిడి ఉన్న సమస్యల గురించి తెలుసుకున్నారు. ఈ యూనిట్ లో ఇంతకు ముందు ఇవ్వబడ్డ సందర్భం 2, టీచర్ యొక్క సందర్భంలో స్కూలు సెట్టింగ్ లో కమ్యూనిటీ మొబిలైజేషన్ ప్రక్రియ గురించి చర్చించబడింది. మీరు ఒక మోబిలైజర్ఒక ప్రాంతవాసిగా ఉన్న వివిధ కమ్యునిటీ ల గురించి ఆలోచించగలరా? అలాంటి అన్ని రకాల కమ్యునిటీ ల జాబితా తయారు చేయండి.

…………………………………………………………………………………

…………………………………………………………………………………

…………………………………………………………………………………

మీరు గుర్తించిన ఈ కమ్యూనిటీల్లో ఏదైనా ఒక సాధారణ అవసరాన్ని సూచించండి? గుర్తించబడ్డ అవసరాన్ని తీర్చడం కొరకు కమ్యూనిటీని సమీకరించే మార్గాలను సూచించడానికి కూడా ప్రయత్నించండి. ( ఇంతకు ముందు ఇవ్వబడ్డ సంబంధిత టీచర్ యొక్క సందర్భం 2ని రిఫర్ చేయండి)

…………………………………………………………………………………

…………………………………………………………………………………

…………………………………………………………………………………

ముగింపు:-

- ఎక్కడ ప్రజలు ప్రణాళికలు చేసి, ఆ ప్రణాళికల ప్రకారం పనులు చేస్తారో, దానినే కమ్యూనిటీ మొబిలైజేషన్ అని అంటారు. తమ సమాజాన్ని, వారి జీవితాలను మార్చే బాధ్యత కూడా వారిదే.
- కమ్యూనిటీ మొబిలైజేషన్ అనేది ఒక సామర్ధ్యాని నిర్మించే ప్రక్రియ, దీని ద్వారా వ్యక్తులు, గ్రూపులు లేదా సంస్థలు తమ స్వంత చొరవ లేదా ఇతరుల ద్వారా ప్రేరేపించబడ్డ లేదా వారి అభివృద్ధి కొరకు పాల్గొనే మరియు స్థిరమైన ప్రాతిపదికన కార్యకలాపాల ప్రణాళికను చేయడం మరియు మదింపు చేయడం జరుగుతుంది.
- కమ్యూనిటీ మొబిలైజేషన్ అనేది విద్య , ఆరోగ్యం, పరిశుభ్రత, జనాభా, కాలుష్యం మరియు లింగ పక్షపాతం వంటి ప్రాథమిక సమస్యలను వ్యవహరించడంలో, ఒక విలువైన, ప్రభావవంతమైన మరియు సమర్థవంతమైన భావనను కలిగి ఉన్నది.
- కమ్యూనిటీ మొబిలైజేషన్ ప్రక్రియలో వివిధ రకాల సమస్యలు ఇమిడి ఉంటాయివాటిని పరిష్కరించే దిశగా ముందుకు వెళ్ళాలి.
- కమ్యూనిటీ సమన్వయకర్త అనేది కమ్యూనిటీ భాగస్వామ్యాన్ని పెంపొందిస్తుంది, ఉమ్మడి లక్ష్యాన్ని సాధించడం కొరకు వనరులను సమీకరించేలా చూస్తుంది.
- బలమైన కమ్యూనిటీ సమన్వయకర్తకు ఒక నిర్దిష్ట నైపుణ్యం ఉండాలి. ఈ విషయంలో సమర్థవంతమైన కమ్యూనికేషన్ స్కిల్స్ చాలా ముఖ్యం.
- విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పెంపొందించడం కొరకు లభ్యం అవుతున్న వనరుల యొక్క వినియోగాన్ని గరిష్టం చేయడం కొరకు టీచర్ ఒక సమర్థవంతమైన కమ్యూనిటీ సమన్వయకర్తగా ఉండవచ్చు.

**EXERCISE**:-

పైన జాబితా చేయబడ్డ SSA కింద కనీసం ఒక కమ్యూనిటీ మొబిలైజేషన్ యాక్టివిటీని ఎంచుకోండి మరియు దానికి సంబంధించిన వివరణను మీ స్వంత పదాల్లో రాయండి( కనీసం 500 పదాలు).

# 4. నిరంతర సమగ్ర ముల్యాంకన సాధనాలు – గ్రేడింగ్ విధానం పై అవగాహన

## (Over View on Continues Comprehensive Evaluation (CCE) Tools – Grading Procedure )

### కింది వాటి పై మీ స్పందన తెలియజేయండి:-

- నిరంతర సమగ్ర మూల్యాంకనం అంటే ఏమిటి?
- ప్రతి సబ్జెక్టులో వేటిని మూల్యాంకనం చేస్తారు?
- మూల్యాంకనం ఎన్ని విధాలుగా నిర్వహిస్తారు?
- CCE రిజిస్టర్లు ఎన్ని ?

### అభ్యాసన లక్ష్యాలు (LEARNINGOBJECTIVES):-

ఈ యూనిట్ నందు కింది అభ్యాసన లక్ష్యాలను సాధించగలరు......

- నిరంతర సమగ్ర ముల్యాంకన ఆవశ్యకతను వివరించగలరు
- ముల్యాంకన విధానంలో వచ్చిన మార్పుల గురించి వ్యాఖ్యానించగలరు
- పర్యవేక్షణ సమయంలో ఉపాధ్యాయులు సిసిఇ రిజిస్టర్లను నింపడంలో చేసే లోపాలను గుర్తించగలరు

### పరిచయం (INTRODUCTION):-

నిరంతర మరియు సమగ్ర మూల్యాంకనం (సి.సి.ఇ) అనేది భారతదేశం యొక్క విద్యా హక్కు చట్టం – 2009 ద్వారా నిర్దేశించబడిన ఒక ముల్యాంకన ప్రక్రియ. ఈ విధానాన్ని రాష్ట్ర ప్రభుత్వాలు 1 నుండి 10 వ తరగతులకు మరియు భారతదేశంలోని సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ (సి.బి.ఎస్.ఇ) 1 నుండి 12 తరగతులకు ప్రవేశపెట్టింది.

సాంప్రదాయిక CHALK మరియు TALK బోధనా పద్ధతి నుండి అపారమైన మార్పులను CCE (మూల్యాంకనం) తీసుకొచ్చింది. దీనిలో భాగంగా, విద్యా ప్రమాణాలతో పాటు పాఠ్య మరియు పాఠ్యేతర మూల్యాంకనంలో విద్యార్థుల మార్కులను **గ్రేడు**లుగా అంచనా వేయబడతాయి.

బోధనాభ్యసన ప్రక్రియల నిర్వహణలో తరగతి గది మరియు తరగతి గది బయటవిద్యార్థుల అభ్యాసనాభావాలను సరిగ్గా ముల్యాంకనం చేయవలెనన్న C.C.E నిర్వహణపై స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలి.C.C.Eలో మూల్యాంకన సాధనాలపై మరియు గ్రేడింగ్ ప్రక్రియ పై తనిఖీ చేయు అధికారులకు స్పష్టమైన అవగాహన లేకపోతే, గ్రేడింగ్ రిజిస్టర్ లో ఉపాధ్యాయులు పొందు పరిచిన అంశాలలోని తప్పిదాలను మరియు వివిధకృత్యాల ద్వారా విద్యార్థులు నేర్చుకునే అవగాహనను గమనించలేరు.

### నిరంతర సమగ్ర మూల్యాంకనంఅంటే ఏమిటి?

**నిరంతరం** అంటే పిల్లల ప్రగతిని ఒక సంఘటనకో, సందర్భానికో పరిమితం చేయకుండా ఎల్లప్పుడూ పరిశీలించడం. అనగా! నిరంతరం పాఠశాల లోపల, వెలుపల పిల్లల మానసిక, శారీరక వికాసాలను ఒక క్రమ పద్ధతిలో పరిశీలిస్తున్నామని పిల్లలకు తెలియకుండానే పరిశీలించాలి. అభ్యాసన లోపాలను గుర్తించి సవరణాత్మక చర్యలు చేపట్టడం ద్వారా ఉపాధ్యాయుడు, విద్యార్థి ఇద్దరు చెప్పడం, నేర్చుకోవడంపై స్వీయముల్యంకనాన్ని చేసుకోగలగాలి.

**సమగ్రం** అంటేపిల్లల సర్వతోముఖాభివృధి, అనగా! పిల్లల శారీరక, నైతిక, ,మాసిక, జ్ఞానాత్మక రంగాలలో అభివృధి అని అర్ధం. ఇందుకోసం విద్యా ప్రణాళికలో సూచించిన పాఠ్య మరియు సహ పాఠ్య అంశాలకు సమాన ప్రాధాన్యత ఇస్తూ సృజనాత్మక, తార్కిక, విశ్లేషణాత్మక అంశాలను మూల్యాంకనం చేయాలి. దీనికోసం కళలు, పనివిద్య, కంప్యుటర్ విద్య, ఆరోగ్యం, విలువల విద్య వంటి సహ పాఠ్యాంశాలు పాఠ్య ప్రణాళికలో చేర్చడం జరిగింది.

బట్టీ విధానం నుండి వేరుపడి విద్యార్థులు స్వంతంగా ఆలోచించి వ్యక్తీకరణం చేయడంపై మూల్యాంకనం దృష్టి పెట్టాలి. అంతేగాక, విద్యార్థుల విద్యా ప్రమాణాలను ఏ మేరకు పొందారో అనేది తెలుసుకోవడం మీద దృష్టి పెట్టాలి.

## మూల్యాంకనం ఏ విధంగా నిర్వహించాలి?

పిల్లల ప్రగతిని అంచనా వేయుటకు నిరంతర సమగ్ర మూల్యాంకనం రెండు దశలలో జరుగుతుంది.

1. నిర్మాణాత్మక మూల్యాంకనం (Formative Assessment)
2. సంగ్రహణాత్మక మూల్యాంకనం (Summative Assessment)

### 1. నిర్మాణాత్మక మూల్యాంకనం (Formative Assessment -FA)

నిరంతర సమగ్ర మూల్యాంకనంలో నిర్మాణాత్మక మూల్యాంకనం అత్యంత కీలకమైనది. ఇది సాంప్రదాయ పద్ధతిలో నిర్వహించే పరీక్ష కాదు. ఇది పిల్లలకు తెలియకుండానే బోధనాభ్యసన ప్రక్రియలు నిర్వహించే క్రమంలోనే పిల్లల ప్రగతిని ఎప్పటికప్పుడు పరిశీలించే పద్ధతి. దీనిలో **నాలుగు సాధనాలుంటాయి.**

| | | |
|---|---|---|
| I. | నూతన గణిత సమస్యల తయారీ-ప్రదర్శన | – 5 మార్కులు |
| II. | పిల్లల రాతాంశాలు | – 5 మార్కులు |
| III. | ప్రాజెక్టు పనులు | – 5 మార్కులు |
| IV. | లఘు పరీక్ష | – 5 మార్కులు |
| | **మొత్తం** | **– 20 మార్కులు** |

**గమనిక:** మొదటి మూడు అంశాలను 10 మార్కులకు నిర్వహించి దానిని 5 మార్కులకు కుదిస్తారు. నాలుగోవ అంశమును 20 మార్కులకు కేటాయించి 5 మార్కులకు కుదిస్తారు.

### 2. సంగ్రహణాత్మక మూల్యాంకనం )Summative Assessment- SA)

ఇది సాధారణంగా విద్యార్థులు రాసే పరీక్ష దీనిని సంవత్సరంలో రెండుసార్లు నిర్వహిస్తారు. మొదటిది సెప్టంబర్ /అక్టోబర్ మాసాల్లో, రెండవది మార్చిలో నిర్వహిస్తారు. 10వ తరగతి విద్యార్థులకు రెండవ ఎస్.ఎ. పబ్లిక్ పరీక్ష మాత్రమే, 10వ తరగతి పబ్లిక్ పరీక్షలు మినహా మిగిలిన ఎస్.ఎ. పరీక్షలకు డి.సి.ఇ.బి. వారు ప్రశ్నాపత్రాలను తయారుచేసి సరఫరా చేస్తారు. ఈ ప్రశ్నా పత్రం వివిధ సబ్జెక్టులకు ఆయా విద్యా ప్రమాణాల భారత్వం ఆధారంగా తయారు చేస్తారు. సాధారణంగా ప్రశ్నల సరళి కింది విధంగా ఉంటుంది.

- పాఠ్యపుస్తకంలోని ప్రశ్నలు నేరుగా ఇవ్వరు.
- విద్యార్థులు తాము నేర్చుకున్న అంశాలను అవగాహన చేసుకొని స్వంతంగా సమాధానాలు రాసేటట్లుగా ప్రశ్నలు వుంటాయి.
- ప్రశ్నాపత్రం చదివి అర్థం చేసుకోవడానికి అదనంగా 15 నిమిషాల సమయం కేటాయిస్తారు.
- 6-8తరగతులకు 80 మార్కులకు (ప్రతి సబ్జెక్టు ఒక పేపర్) పరీక్ష నిర్వహిస్తారు.
- 9, 10 తరగతులకుహిందీ తప్ప మిగిలిన సబ్జెక్టులన్ని రెండు పేపర్లలో పరీక్ష నిర్వహిస్తారు.
- ప్రతి పేపర్ 40 మార్కులకు, హిందీ 80 మార్కులకు పరీక్ష నిర్వహిస్తారు.
- ప్రశ్న పత్రంలో పాఠాల వారిగా లేదా అధ్యాయం వారిగా భారత్వం ఉండదు. కేవలం విద్యా ప్రమాణాల వారిగా భారత్వం మాత్రమే ఉంటుంది.

## మూల్యాంకనం చేయవలసిన అంశాలు?

ప్రతి సబ్జెక్టులో నిర్దేశించబడిన విద్య ప్రమాణాలను విద్యార్థులు సాధించారో లేదో తెలుసుకోవడానికి మూల్యాంకనం చేయాలి. విశాయంశాల వారీగా విద్య ప్రమాణాలు/సామర్ధ్యాలు ఒక్కసారి పరిశీలిద్దాం!

**తెలుగు**

- వినడం, ఆలోచించి మాట్లాడడం
- ధారాళంగా చదవడం, అర్థం చేసుకొని ప్రతిస్పందించడం
- స్వీయ రచన (సొంతంగా రాయడం)
- సృజనాత్మక వ్యక్తీకరణ
- ప్రశంస
- పదజాలం, వ్యాకరణాంశాలు

హిందీ

- సున్ నా , బోల్ నా
- అర్థ గ్రహణ కే సాథ్ పడ్ నా
- స్వీయ రచన
- సృజనాత్మక్ అభివ్యక్తీకరన్
- ప్రశంశ
- వ్యాకరన్, శబ్ద భండాగార్

ఇంగ్లీష్

- Listening, speaking
- Reading comprehension
- Conventions of writing
- Vocabulary, Grammar
- Creative expression

గణితం

- గణిత భావనల అవగాహన, సమస్య సాధన
- కారణాలు చెప్పడం- నిరూపణలు
- గణిత పరిభాషలో వ్యక్తీకరణ
- సంబంధాలు చెప్పడం
- ప్రాతినిధ్య పరచడం - దృశ్యీకరణ

సైన్స్

- విషయ అవగాహన
- ప్రశ్నించడం - పరికల్పనలు చేయడం
- ప్రయోగాలు - క్షేత్ర పరిశీలనలు
- సమాచార నైపుణ్యాలు
- బొమ్మలు గీయడం - నమూనాలు తయారు చేయడం
- ప్రశంశ, విలువలు, సౌందర్యాత్మక స్పృహ, నిత్య జీవిత వినియోగం

సాంఘిక శాస్త్రం

- విషయావగాహన
- విషయాన్ని చదివి అర్థం చేసుకోవడం, వ్యాఖ్యానించడం
- సమాచార నైపుణ్యాలు
- సమకాలీన, సామాజిక అంశాలపై ప్రతిస్పందన
- పట నైపుణ్యాలు
- ప్రశంశా విలువలు

అలాగే, విద్యార్థులకు సహ పాఠ్య కార్యకలాపాలలో కూడా కొన్ని విద్య ప్రమాణాలను/సామర్ధ్యాలను నిర్దేశించడం జరిగినది. కానీ, వీటి పై మన ఉపాధ్యాయులు అంతగా శ్రద్ధ వహించడం లేదు. అన్ని అంశాలలో విద్యార్థులు రాణించినప్పుడే పరిపూర్ణ వికాసం సాధించినట్లు అని అర్థం. అంతేకాకుండా, పదోవ తరగతి విద్యార్థులకు అంతర్గత పరీక్షలలో ఈ అంశాలలో (20) మార్కులను కేటాయిస్తారు అని మనందరికీ తెలుసు! ఆ మార్కులను ఏ ప్రాతిపదికన ఇస్తున్నారో కూడా పరిశీలించవలసిన అవసరం ఉన్నది. కావున, మీరు మానిటరింగ్ చేయునప్పుడు ఈ అంశాలను కూడా పరిగణంలోకి తీసుకోని అవసరమైతే ఆయా ఉపాధ్యాయులకు తగు సూచనలు సలహాలు చేయాలి.

**కళలు - సాంస్కృతిక విద్య**

- బొమ్మలు గీయడం నమూనాలు చేయడం రంగులు వేయడం అలంకరణలు చేయడం
- ఓరిగామి టాన్ గ్రామ్ కుట్లు-అల్లికలు
- నాటికలు , ఏకాంకిక లు, అభినయించడం, కొరియోగ్రఫీ
- పాటలు పాడడం, వాయిద్య పరికరాల వినియోగం
- నృత్యం, స్థానిక కళారూపాలు ప్రదర్శించడం

**ఆరోగ్యం - వ్యాయామ విద్య**

- ఆటలలో పాల్గొనడం క్రీడాస్ఫూర్తి
- యోగా ధ్యానం స్కౌట్స్ అండ్ గైడ్స్ ఎన్సిసి
- వ్యక్తిగత , పరిసరాల పరిశుభ్రత, ఆరోగ్య అలవాట్లు
- కుటుంబ సంబంధాలు, భద్రత, ప్రథమ చికిత్స
- ఆరోగ్యం పౌష్టికాహారం మంచి ఆహారపు అలవాట్లు

**విలువలు - జీవన నైపుణ్యాలు**

- మంచి, చెడు , వివక్షణ జ్ఞానం, సత్ప్రవర్తన
- రాజ్యాంగ విలువలు పాటించడం
- సహనం, దయ, తదానుభూతి మొదలగు వ్యక్తిగత విలువలు
- జీవన నైపుణ్యాలు, ఆలోచన నైపుణ్యాలు
- ఉపాధ్యాయులు, సహోధ్యాయులు పాఠశాల, సమాజం ప్రభుత్వ ఆస్తులు పట్ల సరైన వైఖరులు కలిగి ఉండడం.

**పని, కంప్యూటర్ విద్య**

- పనిముట్ల వినియోగం వస్తువుల తయారీ
- పాఠశాల కార్యక్రమాలలో పాల్గొనడం, అంతర కరికులం కార్యక్రమాల నిర్వహణ, బాధ్యతలు నిర్వర్తించడం.
- కంప్యూటర్ నైపుణ్యం నేర్చుకోవడం
- కంప్యూటర్ ను వినియోగించడం
- సామాజిక కార్యక్రమాలు, శ్రమదానం

**పర్యవేక్షణ సమయంలో ఉపాధ్యాయులు నింపిన సిసిఇ రిజిస్టర్లలో/రిజిస్టర్లలో  గుర్తించదగు ఖాళీలు/అంతరాలు:-**

ప్రతి పాఠశాలలో విద్యార్థుల ప్రగతి నివేదికను కింద తెలుపబడిన CCE రికార్డులను / రిజిస్టర్ లలో పొందుపరచబడుతున్నాయో? లేదో? పర్యవేక్షణ సమయంలో ముందుగా పరిశీలించాలి.

1. ఉపాధ్యాయుని వ్యక్తిగత మార్క్స్ రిజిస్టర్– Personal Marks Register of teacher (PMR)
2. తరగతి మార్క్స్ రిజిస్టర్ / పిల్లల ప్రగతి నమోదు రిజిస్టర్ – Class Marks Register / Pupil's Grading Register (PGR)
3. విషయయ వారీ ప్రగతి నమోదు రిజిస్టర్ / కేంద్రీయ మార్క్స్ రిజిస్టర్– Central Marks Rigister (CMR)
4. విద్యార్థి సంచిత సమగ్ర ప్రగతి నివేదిక – Cumulative and Comprehensive Progress Record (CR)

**మీరు స్కూళ్ళను సందర్శించినప్పుడు CCE రిజిస్టర్/రికార్డుల నమోదులో ఎటువంటి ఖాళీలను / అంతరాలను గుర్తిస్తున్నారో ఇప్పుడు పరిశీలిద్దాం!**

1. చాలా మంది ఉపాధ్యాయులకు అసలు ఉపాధ్యాయుని వ్యక్తిగత మార్క్స్ రిజిస్టర్ గురించి తెలియదు.
2. కొంత మందికి తెలిసిన కూడా రాయడం లేదు.
3. కొంత మంది ఉపాధ్యాయులు PMR రాసినా కూడా ఏదో నామా మాత్రగానే రాస్తున్నారు. అందులో ఉండే అన్ని కాలమ్స్ రాయకుండా అసంపూర్ణంగా నమోదు చేస్తున్నారు.
4. పరీక్ష పెట్టి మూల్యాంకనం వెంటనే చేసి వెంటనే విద్యార్థుల ప్రగతి నమోదు చేయకుండా ఆలస్యం చేయడం.
5. రిజిస్టర్లో నమోదు చేసిన మార్కులకు మరియు గ్రేడ్లకు సంబంధం లేకుండా ఉండటం.
6. ప్రతి పరీక్ష ఫలితాల నివేదికకు చివర ప్రధానోపాధ్యాయుని సంతకం లేకుండా ఉండటం.
7. సహ పాఠ్య అంశాలలో పరీక్షను నిర్వహించాకుండానే / మూల్యాంకనం చేయకుండనే విద్యార్థుల ప్రగతిని అంచనా వేసి నమోదు చేయడం.
8. CMR కి CRకి భేదం తెలియకుండా ఉండడటం.
9. విద్యార్థి సంచిత సమగ్ర ప్రగతి నివేదిక (CR)లో మొదటి రెండు పేజీలలో ఉన్న విద్యార్థికి సంబంధించిన ప్రాధమిక వివరాలను పూర్తిగా తెలుపకుండా ఉండటం.
10. CRలో విద్యార్థుల ఆరోగ్య సమాచారం రాయక పోవడం.
11. CRలో సంగ్రహణాత్మక ముల్యాంకనమునకు సంబంధించి విద్యార్థులకు వివరణాత్మక సూచనలను రాయడం లేదు.
12. CRలో గతంలో చదివిన పాఠశాల తాలూకా వివరాలను నమోదు చేసి లేవు. అలాగే, ఈ రికార్డును విద్యార్థి పాఠశాల నుండి వెళ్ళినప్పుడు ప్రస్తుత పాఠశాల వివరాలను కూడా రాసి పంపాలి. కానీ, ఇది జరుగాడంలేదు.
13. చివరిది కానీ ముఖ్యమైనది CRలో ఉన్న స్కూల్ సర్టిఫికేట్ రాయడం లేదు.

## అభ్యాసన ఫలితాలపై అవగాహన:-

జాతీయ విద్య విధానం (NEP) – 1986 మరియు 1992 ప్రకారం విద్యార్థులలో కనీస సామర్ధ్యాలను నేర్పించడం కోసం Minimum Level of Learning (MLLs) – కనీస స్థాయి అభ్యసనం అను ముఖ్య కార్యక్రమమును చేపట్టడం జరిగింది. దీనినే ప్రస్తుతం ABC (Attainment of Basic Competences) అను కార్యక్రమముగా రాష్ట్ర విద్యా శాఖ మరియు **పునాది** అను కార్యక్రమమును గిరిజన సంక్షేమ శాఖ చేపట్టడం జరిగింది. కార్యక్రమం పేరు ఏదైనప్పటికి ప్రతి సారి విద్యా విధానంలో **కనీస సామర్ధ్యాలపైనే** ఎక్కువ దృష్టిని కేంద్రీకరించడానికి గల కారణాలను ఉపాధ్యాయులుగా మనం విశ్లేషించుకోవాలి.

విద్యార్థులలో కనీసస్థాయి అభ్యసనం ఎంతవరకు జరుగుతుందో తెలుసుకోవడం కోసం జాతీయ సాధన సర్వే (NAS) నిర్వహించడం జరిగుతుంది. అభ్యసన ఫలితాలు (LOC) అనేది విద్యార్థులు ఆయా తరగతుల్లో ఆశించిన ఫలితాలు సాధించారా? లేదా? అని తెలియజేసే ఒక **"మూల్యాంకన ప్రమాణం"** గా చెప్పచవచ్చు. అభ్యసన ఫలితాలు విద్యార్థుల అభ్యసన స్థాయిలను తెలుసుకోవడంలో ఉపాధ్యాయులకు ఎంతగానో దోహదపడతాయి.

కావున విద్యా హక్కు చట్టం – 2009 ప్రకారం ఉచిత మరియు నిర్బంధ విద్యలో భాగంగా **అభ్యసన ఫలితాలను** (LOC) అన్నీ ప్రభుత్వ, ప్రభుత్వ ఎయిడెడ్ మరియు ప్రైవేట్ పాఠశాలల్లో చేర్చడం జరిగినది.

"The only source of knowledge is experience" – Albert Einstein

విద్యను అభ్యసించే క్రమంలో పిల్లలు తరగతి గదిలోనే కాకుండ వారికి నిజజీవితంలో ఎదురయ్యే ప్రతి సందర్భంలో పొందిన ప్రత్యక్ష అనుభవాల ద్వారా కూడా జ్ఞానాన్ని పొందుతారు. ప్రతి పిల్లవాడికి వ్యక్తిగతంగా సహజ సామర్థ్యాలు ఉంటాయి. వారు నేర్చుకొనే క్రమంలో వారి సహజ నైపుణ్యాలు వారికి దోహదపడతాయి. కానీ ఆసహజ సామర్థ్యాలను నైపుణ్యాలుగా పరివర్తన చేయాల్సి ఉంటుంది. కావున ప్రతి పిల్లవాడిలో ఉన్న సహజ నైపుణ్యాలను మెరుగుపరిచే విధంగా తరగతి గదిని సిద్ధపరచల్సినఅవసరంఉంది.

**ఆలోచించి చర్చించండి**

- **అభ్యసనలో విద్యా ప్రమాణాలు ఎందుకు తగ్గిపోతున్నాయి?**
- **పిల్లలో అభివృద్ధి పరచవలసిన సామర్థ్యాలు ఏవి?**

## విద్యా ప్రమాణాలు, అభ్యసన ఫలితాలు ఒకటేనా? ఎందుకు?

తరగతి గదిలో పిల్ల"లలో అభ్యసనాభివృద్ధిపరచుటకు మనకు గణిత విద్యాలక్ష్యాలను మార్గనిర్దేశనం చేసే ప్రవచనలు /వ్యాఖ్యలనే **విద్యాప్రమాణాలు "అభ్యసన ఫలితాలు** / అంటారుఅభ్యసన ఫలితాలను /వెళ్లేముందు విద్యాప్రమాణాలు ఉపాధ్యాయుడు తగతి గదికి . .నిర్ధారించి రాసుకోవడానికి ముందు వీటిని మరింత క్షుణంగా అర్థం చేసుకోవాల్సి ఉంది

- ఇవి సవివరమైన వాఖ్యాలు.సమాజంలో సాధారణ మనుషులు కూడా వీటిని అర్థం చేసుకొనే విధంగా ఉంటాయి .
- తరగతి గదిలో బోధనాభ్యసన ప్రక్రియకు మార్గనిర్దేశనం చేసే విధంగా మరియు పిల్లలు అభ్యసనం తరువాత ఏ నైపుణ్యం ప్రదర్శించాలో తెలుపుతాయి .
- ఇవి కొన్ని సార్లు ఒక అంశంపై గాని, మరి కొన్ని సార్లు ఎక్కువ అంశాలను కలిపిగాని, అలాగే ఒకే నైపుణ్యంగాని, ఎక్కువ నైపుణ్యాలను కలిగిగాని నిర్వచించబడతాయి.

కావున పై విషయాలను బట్టి విద్యా ప్రమాణాలుఅభ్యసన ఫలితాలు ఒకే అంశములోగాని/, కొన్ని విషయాలను కలిపిగాని, ఒకే నైపుణ్యంలో గాని, కొన్ని నైపుణ్యాలలో గాని సాధించడానికి మరియు పిల్లలు వాటిని ప్రదర్శించడానికి ఉపాధ్యాయుడు బాధ్యత తీసుకోవాల్సి ఉంటుంది .

> ఒక ప్రత్యక్షమైన విషయం గాని, విషయంతో కాని నిర్ధేశించబడిన సమయంలో పిల్లలకు **ఏమి తెలిసి ఉండాలి?వారు ఏమి చేయగల్గాలి? మరియు ఏ నైపుణ్యం ప్రదర్శించగల్గాలి?** అని తెలిపే వివరణాత్మకమైన వ్యాఖ్యలనే విద్యా ప్రమాణాలు .అభ్యసన ఫలితాలు అంటారు /

## ఏమి తెలిసి ఉండాలి?

పిల్లలు తమ తమ తరగతిలో నిర్దేశించిన అభ్యసన ఫలితాలు సాధించుటకు వాటి సాధనకు అవసరమైన కనీస సామర్థ్యాలు సాధించగల్గి ఉండాలి. అప్పుడే వారికి అభ్యసన సులువు అవుతుంది. గణితంలో ఏ భావనైన / ఏ అంశాన్నైన అభ్యసించాలంటే ఆ భావనకు /అంశమునకు **అవసరమైన పూర్వభావనలపై** అవగాహన అత్యావశ్యకం. పిల్లలు ఆయా తరగతులకు చెందిన పూర్వ భావనలపై పట్టులేనట్లైతే అభ్యసనలో పాల్గొనడం జరగదు. దీనితో వారు అభ్యసనలో వెనుకబడిపోతారు. కావున ఉపాధ్యాయులుగా మనం ఎప్పటికప్పుడు చెప్పబోయే అంశాలపట్ల పిల్లకు ఏమి తెలిసివుండాలో గుర్తించి అవి కల్గి ఉన్నారో లేదో పరిశీలించాలి. ఒకవేళ ఆ సామర్థ్యాలు లేకపోతే వాటిని కల్పించిన తరువాత ముందుకెళ్ళాలి.

**ఉదాహరణ:** 10వ తరగతి వాస్తవ సంఖ్యలు నుండి ఒక అభ్యసనాంశాన్ని పరిశీలిద్దాం!

**అభ్యసన ఫలితం:**-యూక్లిడ్ భాగహార శేష విధిని ఉపయోగించి రెండు సంఖ్యల గా.సా.భా ను కనుగొనుట.

**కావలసిన పూర్వభావనలు:**- గుణిజాలు , కారణాంకాలు, భాగాహారం మరియు భాగహార న్యాయం.

## ఏమి చేయగల్గాలి?

ప్రతి తరగతికి గణితంలో నిర్ధేశించిన వివిధ విభాగలైన సంఖ్యా వ్యవస్థ, బీజగణితం, జ్యామితి, సాంఖ్యక శాస్త్రం, సంభావ్యత, క్షేత్రమితి మొదలైన భావనాలకుతరగతుల్లో నిర్ధేశించిన పిల్లలు ఆయా .అంశాలకు చెందిన అభ్యసన ఫలితాలను పిల్లలు సాధించగల్గాలి/ అభ్యసన ఫలితాల సాధనకు అవసరమైన పూర్వ భావనాలపై అవగాహన పొందడం,**సమస్యలు సాధించడం, గణిత పదజాలంను వినియోగించడం, నిరూపణలు, సాధారణీకరణలు, గ్రాఫులను ప్రదర్శించడం మరియు నిర్మాణాలు చేయడం వంటివి చేయగల్గాలి**.

## ఏమి ప్రదర్శించగలగాలి?

విద్యార్థులు ఆయా విషయంశాలకు సంబంధించిన విద్యాప్రమాణాలను / సామర్థ్యాలను ప్రదర్శించాగాలగాలి.

ఈ అభ్యసన ఫలితాలు మన రాష్ట్రంలో SCF – 2011 (State Curriculum Framework) సూచనలననుసరించి అన్ని తరగతుల విషయాలకు సంబంధించి అభ్యసన ఫలితాలను, బోధన వ్యూహాలకు అనుగుణంగా పాఠ్యపుస్తకాలను రూపొందించడం జరిగింది. మన పాఠ్యపుస్తకాల్లోనే గణితంలో చివరి పేజిలో సిలబస్, విద్యాప్రమాణాలు/అభ్యసన ఫలితాలు, ఎలా బోధించాలి, వేటిని బోధించాలి? ఏమి సాధించాలి? అనే అంశాలను ఉపాధ్యాయులకు మరియు పిల్లలకు ప్రత్యకంగా సూచనలు కూడా ఇవ్వడమైంది. వీటన్నిటిని అవగాహన చేసుకొని పాఠ్యపుస్తకాలు సమగ్రంగా వినియోగించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది.

ఇందుకోసం ఉపాధ్యాయులుగా మనం సమగ్రమైన బోధనా వ్యూహాలను రచించుకొని, దానికనుగుణంగా ఆశించిన అభ్యసన ఫలితాలను పిల్లలలో పెపోందించగలిగినప్పుడే నాణ్యమైన విద్యను అందించగలుగుతాం.

అందుకుగాను, విస్తృత శిక్షణా కార్యక్రమంలో భాగంగా ఉపాధ్యాయులకు రెండు రకాల Assignments ఇచ్చి ఉన్నారు. వీటిని పూర్తి చేసి తగు ప్రధానోపాధ్యాయులతో ధృవీకరణ చేసుకోవాలనిశిక్షణలో చెప్పి ఉన్నారు. అంతేకాకుండా, వాటినిPMRC కూడా పరిశీలించి అందరు ఉపాధ్యాయులు పూర్తి చేసే విధంగా మోనిటరింగ్ చేయాల్సి ఉంది.తదుపరి గిరిజన సంక్షేమ శాఖా, హైదరాబాద్ కార్యాలయమునకు తమరి ద్వారా సమర్పించవలసి ఉన్నది. ఉపాధ్యాయులకు ఇచ్చిన ఫార్మట్స్ కింది రకంగా ఉంటాయి. మీరు తనిఖికి వెళ్లి నప్పుడు ఉపాధ్యయులందు ఇదే విధంగా రాస్తున్నారో?లేదో?పరిశీలించాలి.

ASSIGNMENT-1

**అభ్యాసన ఫలితాలనుగుర్తించుట**

**తరగతి:** **సబ్జెక్టు:** **ఉపాధ్యాయుని పేరు:**

| విషయాంశం | అభ్యసన ఫలితం | కావలసిన పూర్వ భావనలు |
|---|---|---|
| | | |
| | | |
| | | |
| | | |
| | | |
| | | |

ASSIGNMENT-2

**అభ్యాసన ఫలితాల సాధన – వ్యూహం -తరగతి అన్వయం (Lesson Plan)**

**తరగతి:** **సబ్జెక్టు:** **ఉపాధ్యాయుని పేరు:**

| విషయాంశం | అభ్యాసన ఫలితం | సంబంధిత భావనలు | కావలసిన పూర్వ భావనలు | బోధన ప్రక్రియ | కావలసిన వనరులు |
|---|---|---|---|---|---|
| | | | | | |
| | | | | | |
| | | | | | |
| | | | | | |
| | | | | | |
| | | | | | |
| | | | | | |

**గమనిక:-** పైన తెలిపిన ఫార్మట్స్ సంబంధిచిన సమాచారమును అధ్యాయం(8) (శిక్షణాఅంశం) లో చెప్పిన విధంగా consolidate చేసి గిరిజన సంక్షేమ శాఖా, హైదరాబాద్ కార్యాలయమునకు పంపవలసి ఉన్నది.

## ముగింపు:-

NAS సర్వే కు ముందు కేంద్రం అన్ని రాష్ట్రాలకు నిర్దేశించిన సిలబస్ ఆధారంగా అభ్యసన ఫలితాలు రూపొందించి అన్ని రాష్ట్రాల విద్యా శాఖలకు పంపి తమ సిలబస్, అభ్యసన ఫలితాలతో సరిచూడమని సూచించింది. అలాగే అభ్యసన ఫలితాలతో కూడిన పోస్టర్, బ్రోచర్ మరియు ఉపాధ్యాయ కరదీపికలు రూపొందించి అన్ని పాఠశాలలకు, పిల్లలకు, తల్లిదండ్రులకు అందించి వాటి పట్ల అవగాహన కల్పించాలని సూచించింది.

**పోస్టర్:**

పిల్లలు పాఠ్యాంశాల ఆధారంగా ఆ తరగతి సిలబస్ పూర్తి అయ్యేవరకు సంవత్సరాంతానికి తామేమి చేయగలుగుతున్నామో తెలుసుకోవడానికి వీలుగా వీటిని తరగతి గదిలో గోడలకు వేలాడదీయాల్సి ఉంటుంది. దీని ద్వారా పిల్లలు ఎప్పటికప్పుడు పాఠ్యాంశాలు పూర్తి కాగానే తాము ఏమి చేయగల్గుతున్నమో పోస్టర్ లను చూసి సమీక్షించుకుంటారు.

**బ్రోచర్:**

అభ్యసన ఫలితాలతో కూడిన బ్రోచర్ ను పిల్లల తల్లిదండ్రులకు పాఠశాల ద్వారా అందజేయడం జరిగింది. ఈ బ్రోచర్ తల్లిదండ్రుల వద్ద ఉంటుంది కావున తమ పిల్లలు గణిత పాఠ్యాంశాల ఆధారంగా ఏమిమి చేయగల్గుతున్నారో ఎప్పటికప్పుడు తెలుసుకోవీలౌతుంద. ఎందులో, ఎక్కడ వెనక బడ్డారో తెలిసుకొని ఉపాధ్యాయులతో చర్చించడానికి తద్వారా తమ పిల్లలకు కావలసిన సహకారం కోరడం సులువు అవుతుంది.

**అభ్యసన ఫలితాలు ఎందుకు ? (లేదా) ఎవరికోసం ఉపయోగపడుతాయి?**

- ప్రతి తరగతికి సంబంధించిన అభ్యసన ఫలితాలు, ఆశించిన రీతిలో బోధన, అభ్యసనలను నిర్దేశించుకోవడానికి ఉపాధ్యాయులకు సహాయ పడుతాయి.
- నాణ్యమైన విద్యను సమకూర్చడంలో తల్లిదండ్రులు, సమాజం, ప్రభుత్వ అధికారులు బాధ్యతాయుతంగా అప్రమత్తంగా ఉండటానికి తోడుపడుతాయి.
- తరగతి వారీగా నిర్ధారించిన అభ్యసన ఫలితాలు ప్రక్రియధారితమైనవి. ఇవి సమగ్ర శిశు వికాసం కోసం ఆశించిన సంపూర్ణ అభ్యసన ఫలితాల ప్రకారం పిల్లవాడి ప్రగతిని మదింపు చేయడానికి తగిన పరిశీలనంశాలను సమకురుస్తాయి.
- దేశంలో విద్యాలక్ష్యాల సాధనలో గల ప్రాంతీయ వ్యత్యాసాలను నిర్మూలించడానికి తోడ్పడతాయి.
- రాష్ట్రాల వారిగా, జిల్లాల వారిగా పాఠ్యబోధన క్రమ ఆశయాలను తరగతి వారిగా అభ్యసన ఫలితాలను స్పష్టం చేయడానికి ఇవి ఉపయోగపడతాయి
- ఇవి ఉపాధ్యాయులను, తల్లిదండ్రులను, విద్యార్థులను అభ్యసన నాణ్యతను మెరుగు పరిచే విధానానికి ప్రాథమిక స్థాయిలో పాఠశాల విద్యను వికసింప చేసేందుకు సహాయపడతాయి.

**అభ్యసన ఫలితాలు –:ప్రాధాన్యతలు –**



నాణ్యమైన విద్యను అందించడంలో అభ్యసన ఫలితాలు తోడ్పడతాయి. ఉపాధ్యాయుల, అభ్యాసకుల బాధ్యతలను స్పష్టం చేస్తున్నాయి. అభ్యసన ఫలితాలు పిల్లలు ఏం నేర్చుకోవాలో తెలుపుతాయి పిల్లలు ఎలా నేర్చుకుంటారు తెలుస్తుంది. అభ్యసన ఫలితాల ఆధారంగా పిల్లల స్థాయిలను నిర్ధారించవచ్చు ఉపాధ్యాయులు సరైన, అవసరమైన బోధనాభ్యసన వ్యూహాలను రూపొందించడంలో సహకరిస్తాయి. పిల్లలు నేర్చుకున్న అంశాలు ఏ మేరకు లేదా ఎంత మేరకు ఉపయోగించుకుంటున్నారు తెలుసుకోవచ్చు.

**అభ్యసన ఫలితాలు – పాఠ్యపుస్తకం సమన్వయం:-**

- 2017 లో విద్యాహక్కు చట్టానికి సవరణ చేసిన కారణంగా నాణ్యమైన విద్యను అందించడం బాధ్యతగా మారింది.నాణ్యమైన విద్యను పొందడం పిల్లల హక్కుగా మారింది. అందరికీ నాణ్యమైన విద్యను అందించే దిశలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఫలితాలను గుర్తించడం జరిగింది. ఈ విషయంలో మిగతా రాష్ట్రాల కంటే తెలంగాణ రాష్ట్రం NCF -2005, RTE – 2009 ప్రతిపాదనల ఆధారంగా NCF-2011 లో సబ్జెక్టుల వారీగా ఆధార పత్రాలను రాష్ట్ర విద్య ప్రణాళిక చట్టం 2011ను రూపొందించడం జరిగింది విస్తృతస్థాయిలోదానికి అనుగుణంగా నూతన పాఠ్య పుస్తకాలు రూపొందించారు.ఈ పాఠ్యపుస్తకంలోవిద్యాప్రమాణాలు / పిల్లలు సాధించాల్సిన సామర్థ్యాల పేరిట విపులంగా చర్చించారు వాటిపై ఉపాధ్యాయులందరికీ అవగాహన కల్పించారు విద్యార్థులు కూడాసామర్థ్యాలను సాధిస్తున్న నేపథ్యం ఆవిష్కృతమైంది.
- అయితే కేంద్ర స్థాయిలో దేశవ్యాప్తంగా నాణ్యత ప్రమాణాలను గుర్తించే అంశాలను **అభ్యసన ఫలితాలు** అని పేర్కొన్నారు.ఇకమీదట అందరూ అనగా అన్ని రాష్ట్రాలలో కూడా అభ్యసన ఫలితాలు అని వ్యవహరించడం తప్పనిసరి ఈ సందర్భంగా మన రాష్ట్రంలో గత విద్యా సంవత్సరంలో అభ్యసన ఫలితాలను నిర్వచించి పోస్టర్ రూపంలో ముద్రించి పాఠశాలలకు పంపిణీ చేశారు ఉపాధ్యాయులు స్కూల్ కాంప్లెక్స్ సమావేశంలో చర్చించారు కూడా, వీటిని బ్రోచర్ రూపంలో ముద్రించి తల్లిదండ్రులకు పంపిణీ చేశారు.
- రూపొందించిన అభ్యసన ఫలితాల ఆధారంగా జాతీయ సర్వే పరీక్షలు 3, 5 మరియు 8వ తరగతి విద్యార్థులకు నిర్వహించారు. ఇక మీదట కూడా జాతీయ స్థాయిలో నిర్వహించే ప్రమాణాల సాధన పరీక్షలు అన్నీ అభ్యసన ఫలితాల ఆధారంగా నిర్వహిస్తారు. కావున అభ్యసన ఫలితాలసాధన ఉపాధ్యాయుల బాధ్యత.

## ప్రగతి పర్యవేక్షణాంతర చర్యలు:-

- ఉపాధ్యాయుడు నిర్దేశించుకున్న లక్ష్యాలు సాధించబడినాయో? లేదో? విద్యర్థుల ప్రగతి నివేదిక ఆధారంగా పరిశీలించాలి. అలాగే, ఏ ఏ అంశాలలో విద్యార్థులు వెనుకబడి ఉన్నారో ఆయా సంబంధిత ఉపాధ్యాయులకు తగు సూచనలు చేయాలి.
- వెనుకబడిన విద్యార్థులను ఉపాధ్యాయులు గుర్తించి వారి పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించేలా సూచనలు చేయాలి.
- నెలకు ఒకసారి పేలవ ప్రదర్శన కనబరిచిన ఉపాధ్యాయులతో సమీక్షా సమావేశాలు నిర్వహించాలి, వారికి తగు శిక్షణా తరగతులను నిర్వహించేలా ప్రణాళికలు రచించుకోవాలి.
- ప్రతినెల అందరు ప్రధానోపాధ్యాయులతో సమీక్షా సమావేశాలు నిర్వహించి, మీరు గమనించిన ఆయా పాఠశాల లోటుపాట్లను సరిదిద్దుకోనేల సూచనలు చేయాలి.
- విద్యార్థుల ప్రగతి నివేదికలను సూచించిన సమయంలో రిజిస్టర్ లలో పొందు పరిచేలా ఉపాధ్యాయులకు మరియు ప్రధానోపాధ్యయులకు సూచనలు చేయాలి.
- పాఠశాలను రెండోవసారి సందర్శించినప్పుడు మీరు సూచించిన అంశాలను / తీర్మానాలను పాటిస్తున్నారో లేదో చూడాలి. పాటించని యడల ఉన్నత అధికారులకు తెలియజేసి అట్టి వారిపై తగు చర్యలు తీసుకోనేల చూడాలి.

## అదనపు అభ్యాసనం:-

- మీరు పాఠశాలలను సందర్శించినప్పుడు ఎటువంటి అంశాలను పరిశీలిస్తారు?
- CCE అమలులో ఉపాధ్యాయులు చేసే తప్పులను మీరు పరిశీలించారా? పరిశీలించినట్లయితే మీరు గుర్తించిన అంశాలను రాసి ఒక నివేదికను తయారు చేయండి.
- విద్యార్థులు ఆశించిన అభ్యాసన ఫలితాలు సాధించాలంటే ఉపాధ్యాయులకు ఎటువంటి శిక్షణా కార్యక్రమాలు అవసరమో సూచించండి.

# 5. పాఠశాల విద్యలో విద్యాహక్కు చట్టం, 2009 – ప్రభావం

## (Impact of RTE in School Education)

**కింది వాటి పై మీ స్పందన తెలియజేయండి:-**

- విద్యాహక్కు చట్టం యొక్క ప్రధాన లక్ష్యం ఏమిటి?
- విద్యాహక్కు చట్టం పాఠశాల విద్యలో ఎటువంటి మార్పులను తీసుకొచ్చింది? మీ అభిప్రాయాన్ని తెలపండి.

**అభ్యాసన లక్ష్యాలు (LEARNINGOBJECTIVES):-**

ఈ యూనిట్ నందు కింది అభ్యాసన లక్ష్యాలను సాధించగలరు......

- RTE చట్టం ప్రకారం పాఠశాల కోసం ప్రమాణాలు మరియు నిబంధనలను వ్యాఖ్యానించగలరు
- నమోదు, ఉపాధ్యాయుడు, నాణ్యత, మౌలిక సదుపాయాలు, మొదలగు వాటిపై RTE ప్రభావాన్ని గుర్తించగలరు
- RTE పై ప్రపంచ విధానాలను పోల్చగలరు
- RTE సిఫార్సులను వివరించగలరు

**పరిచయం (INTRODUCTION):-**

స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి వచ్చిన భారతీయ ప్రభుత్వాల యొక్క ప్రధాన లక్ష్యాలలో సార్వత్రిక విద్యను అందించడం ఒకటి. దీని ఫలితంగా గత కొన్ని దశాబ్దాలుగా వివిధ విధాన మరియు ఆర్థిక జోక్యాలకు దారితీసిందని చెప్పవచ్చు. అబిడ్జన్ డైరెక్టివ్స్ ప్రకారం, విద్య అనేది ప్రాథమిక హక్కు మరియు 6 నుండి 14 సంవత్సరాల వయస్సు గల పిల్లలకు ఉచిత మరియు నిర్బంధ పాఠశాల విద్యను అందించేలా చూడటందేశం ప్రధాన లక్ష్యంగా ఉండాలి. ఈ చట్టం పిల్లల వయస్సుకు తగిన నమోదు, పాఠశాలల కోసం మౌలిక సదుపాయాల నిబంధనలు, మరియు విద్యా ప్రక్రియలో కమ్యూనిటీ పాల్గొనడానికి నిబంధనలను కూడా నిర్దేశిస్తుంది.మానవ వనరుల అభివృద్ధి మంత్రిత్వ శాఖ (MHRD) ఇటీవల నైపుణ్యాల అభివృధికి శిక్షణ మరియు ఉన్నత విద్యపై దృష్టి నిలిపింది, RTE భారతదేశం కోసం అత్యంత ముఖ్యమైన "డెమోగ్రాఫిక్ డివిడెండ్" పొందడానికి ఒక ముఖ్యమైన ఉత్ప్రేరకం. ఇది అమలు చేసినప్పటి నుండి, మొత్తం నమోదు రేట్లలో RTE చట్టం విజయం సాధించింది, కానీ పాలనా పరమైన మరియు నిర్మాణపరమైన లోపాలకు విమర్శలను ఎదుర్కొంది. అభ్యసన నాణ్యతను గణనీయంగా మెరుగుపరచడం కొరకు ఉద్దేశించబడ్డ ప్రభావాన్ని సాధించడం లో అనేక నిబంధనలు పడిపోయాయి. కొన్ని నిబంధనలు అమలు అవరోధాల కారణంగా విఫలమయ్యాయి, మరికొన్ని సమన్వయ లోపం మరియు నిధుల కొరత లేదా కేటాయింపులో జాప్యం కారణంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయి. అంతేకాక, ఆ చట్టం అప్పటి నుండి చట్టస్ఫూర్తికి విరుద్ధంగా కొన్ని సవరణలను చేసింది.

**అమూర్త (Abstract):-** విద్యాహక్కు చట్టం - 2009, భారత దేశ విద్య వ్యవస్థలో ఒక ముఖ్యమైన మైలురాయిగా చెప్పుకోవచ్చు. విద్యాహక్కు చట్టం – 2009 వచ్చి ఇప్పటికే, దశాబ్ద వార్షికోత్సవం పూర్తి చేసుకున్నది. అయినను, పాఠశాలల్లో పేలవమైన అభ్యసన ఫలితాల సమస్య కొనసాగుతూనే ఉంది. విద్యా చట్టం ఇప్పుడు "సులభంగా కొలవడానికి" కొలతలను దాటి, అభ్యసన నాణ్యతపై దృష్టి సారించాలని వాదించింది. అన్నింటిని మించి, భారతదేశంలోని రాష్ట్రాలకు విభిన్న అవసరాలు ఉన్నాయి కనుక, వికేంద్రీకరణ పరిధిని పెంచే దిశగా చట్టం పని చేయాలి. ఈ అధ్యాయం నందు RTE చట్టం యొక్క విజయాలను క్లుప్తంగా వివరించడమే కాకుండా, అది ఎదుర్కొనే సవాళ్లను హైలైట్ చేస్తుంది. అనగా! 25 శాతం రిజర్వేషన్ వ్యవస్థను క్రమబద్ధీకరించడం; నో డిటెన్షన్ పాలసీ అమలు చేయడం; అకారణంగా కఠినమైన నిబంధనలు మరియు చట్టం పరిధిలో బాల్య సంరక్షణ – విద్యను చేర్చాల్సిన అవసరం ఉంది. ఈ సవాళ్ళను చట్టం యొక్క తదుపరి పునరావృతంలో ఎలా పరిష్కరించాలనే దానిపై ఒక విధానపరమైన అంశాలను చేర్చడం జరిగింది.

**భారతదేశంలో విద్యా విధానాలు:-**

భారతదేశంలో ప్రాథమిక విద్య సార్వత్రికీకరణను దృష్టిలో ఉంచుకొని రాజ్యాంగ మరియు చట్ట పరమైన విధానాలు పని చేశాయి. ఇందులో భాగంగా, కొన్ని కీలక మైలురాళ్లు దిగువ ఇవ్వబడ్డాయి:

**భారతదేశంలో విద్యా వ్యవస్థను తీర్చిదిద్దిన ముఖ్యమైన ప్రభుత్వ విధానాలు / Iinterventions:-**

| సంవత్సరం | పాలసీ | వివరణ |
|---|---|---|
| 1950 | రాజ్యాంగ ఆదేశం | రాజ్యాంగ ఆదేశం విద్యను రాష్ట్ర విధానం యొక్క నిర్దేశక సూత్రంగా మార్చింది. "ఈ రాజ్యాంగం ప్రారంభమైన పది సంవత్సరాల వ్యవధిలో, పిల్లలందరికీ 14 సంవత్సరాల వయస్సు పూర్తయ్యే వరకు ఉచిత మరియు నిర్బంధ విద్యను అందించడానికి రాష్ట్రం ప్రయత్నిస్తుంది" అని పేర్కొంది. |
| 1986 | జాతీయ విద్యా విధానం | జాతీయ విద్యా విధానం, 1986 ద్వారా, జాతీయ సమైక్యతను ప్రోత్సహించే విద్యావ్యవస్థలో సమూల పరివర్తనను ప్రవేశ పెట్టాలని భారత ప్రభుత్వం సంకల్పించింది. దీని సూత్రాలు 14 సంవత్సరాల వయస్సు ఉన్న పిల్లలందరికీ ఉచిత మరియు నిర్బంధ విద్య, ఉపాధ్యాయులకు తగిన మరియు సంతృప్తికరమైన ఎమోల్యూమెంట్స్ మరియు శిక్షణ, భాషల అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వడం, విద్యా అవకాశాల సమానత్వం, మరియు పరిశోధనలకు అధిక ప్రాధాన్యత, తక్కువ ఖర్చు మరియు అధిక విద్యార్థుల కోసం నాణ్యమైన పాఠ్యపుస్తకాలు మరియు పరీక్షలను నేర్చుకోవడం కోసం నిరంతర మూల్యాంకన ప్రక్రియగా ప్రవేశపెట్టాలి అని పేర్కొంది. |
| 1993 | శ్రీ ఉన్నికృష్ణన్ తీర్పు | పిల్లలందరికీ 14 సంవత్సరాల వయస్సు వచ్చే వరకు 'ఉచిత మరియు నిర్బంధ విద్య' యొక్క ప్రాథమిక హక్కు యొక్క హోదాను సుప్రీంకోర్టు ఇచ్చింది. |
| 1995 | మధ్యాహ్న భోజన పథకం | నమోదు, నిలుపుదల మరియు హాజరును పెంచడానికి మరియు పిల్లలలో పోషక స్థాయిలను ఏక కాలంలో మెరుగు పరచడానికి ప్రవేశ పెట్టారు. |
| 1998 | విద్యా మంత్రుల సంకల్పం | "యూనివర్సల్ ఎలిమెంటరీ విద్యను మిషన్మోడ్‌లో అనుసరించాలి. ఇది UEE వైపు సమగ్ర మరియు కన్వర్జెంట్ విధానాన్ని అనుసరించాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పింది" |
| 1999 | మిషన్ విధానంలో యు.ఇ.ఇ.పై జాతీయ కమిటీ నివేదిక | యు .ఇ. ఇ కొరకు డిస్ట్రిక్ట్ ఎలిమెంటరీ ఎడ్యుకేషన్లు తయారు చేయడం గురించి నివేదిక నొక్కి వక్కాణించింది. |
| 2001 | సర్వశిక్ష అభియన్ (ఎస్ఎస్ఏ) | 2010 నాటికి ఆరు నుంచి 14 సంవత్సరాల వయస్సు ఉన్న పిల్లలందరికీ ఉపయోగకరమైన మరియు సంబంధిత ఎలిమెంటరీ విద్యను అందించాలని కోరబడింది. ఇది సమాజం యొక్క క్రియాశీల భాగస్వామ్యంతో విద్యా వ్యవస్థను మెరుగుపరచాల్సిన అవసరాన్ని గుర్తించింది మరియు ప్రబలంగా ఉన్న లింగ మరియు సామాజిక అసమానతలను పూడ్చడానికి, జాతీయంగా సమీకృత దేశానికి దారితీసింది. |

**Source:** http://www.educationforallinindia.com/ssa.htm#minis, accessed on 2 March 2016, National Policy on Education 1968, Ministry of Human Resource Development, GoI, http://www.ncert.nic.in/oth_anoun/npe86.pdf, accessed 2 March 2016.

1950 నుంచి నేటి వరకు వరకు, భారతదేశ విద్యా రంగంలో ఎన్నో సంస్కరణలు చేస్తూ విద్య అభివృధిని సాధించడం జరుగుతుంది. అలాగే, విద్య సంస్థల సంఖ్య పెరగడం, ప్రాథమిక మరియు మాధ్యమిక విద్య కొరకు నమోదులు పెరగడం, సమాజంలో బలహీన వర్గాలకు చెందిన బాలికలు మరియు విద్యార్థుల నమోదు పెరగడం మరియు మన రాజ్యాంగం ఏర్పడిన తరువాత టీచర్ మరియు టీచర్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్ ల సంఖ్య పెరగడం వంటి విషయాల్లో గణనీయమైన పురోగతిని చూసింది.

అయితే, ప్రస్తుత దృష్టి మరియు ప్రాముఖ్యత ప్రధానంగా నమోదు సంఖ్యలను లక్ష్యంగా చేసుకోవడం మరియు పాఠశాలల మౌలిక సదుపాయాల ప్రమాణాలను మెరుగుపరచడం ఉన్న, నాణ్యమైన విద్యను అందించడంలో దృష్టి కోల్పోవడం ఆందోళన కలిగించే అంశం. ఎప్పుడైతే, అందరికీ నాణ్యమైన విద్యను అందించగలుగుతామో సమాజంలోని ఆర్థిక, సామజిక అసమానతలు తొలగి అందరికి సమానమైన విద్య అవకాశాలు వస్తాయి. అప్పుడే, ఉన్నతవర్గాలు మరియు నిరుపేదల మధ్య తారతమ్యం లేని భారత దేశాన్ని చూడగలం.

15 నుంచి 59 సంవత్సరాల మధ్య వయస్సు గల జనాభాలో దాదాపు 63 శాతం జనాభా ఉన్న భారతదేశం, ఆర్థిక వృద్ధిలో ముందుకు పోతుంది మరియు జనాభా దాని గరిష్ట స్థాయిలో ఉంది. రాబోయే కొన్ని దశాబ్దాలలో ఈ భారీ జనాభాను సమర్థవంతంగా ఉపయోగించుకోవడం దేశానికి సవాలుగా ఉంటుంది.

ఈ సమయంలో దేశానికి ప్రధాన సవాలు, సమర్థవంతమైన విధానాలను ఊహించడం మరియు అమలు చేయడం, ఇది డెమోగ్రాఫిక్ డివిడెండ్ యొక్క ప్రయోజనం కొరకు పనిచేస్తుంది, తద్వారా దేశ ఆర్థిక అభివృద్ధికి దోహదపడుతుంది. ఈ డెమోగ్రాఫిక్ డివిడెండ్ యొక్క ప్రయోజనాలు మరియు సంభావ్యతను పొందడం కొరకు విద్య వంటి సామాజిక రంగాల్లో పెట్టుబడులు కీలకం అవుతాయి. అటువంటి ముఖ్యమైన సందర్భంలో, విద్యకు సంబంధించిన అత్యంత ముఖ్యమైన చట్టం ఒకటి విద్య హక్కు చట్టం. 4 ఆగస్టు 2009 న భారత పార్లమెంటు ఆర్‌టిఇ చట్టం ఆమోదించినప్పుడు విద్యను ప్రతి బిడ్డకు ప్రాథమిక హక్కుగా మార్చిన 135 దేశాలలో భారతదేశం ఒకటిగా మారింది.

ఈ చట్టం అమల్లోకి వచ్చి దశాబ్దం పూర్తికా వచ్చింది, ఇప్పుడు మనం ఈ చట్టం సాధించిన విజయ గాథలను మనం ఇప్పుడు చూద్దాం. అంతేకాకుండా, ముఖ్యంగా, ఈ చట్టం ప్రభావితం చేయడంలో ఎక్కడ విఫలమైందో మరియు దానిగల కారణాలను విశ్లేషించుకోవాలి, తద్వారా దేశంలోని ప్రతి బిడ్డకు విద్యపై ప్రాథమిక హక్కు ఉన్న అక్షరాస్యులు మరియు విద్యావంతులైన భారతదేశం యొక్క కలను మనం బలోపేతం చేయవచ్చు.

**ఆర్టీఈ చట్టం ప్రకారం పాఠశాల కోసం ప్రమాణాలు మరియు నిబంధనలు :-**

(Standards and regulations for a school under the RTE Act):-

ఉచిత మరియు నిర్బంధ విద్యను ప్రతిబిడ్డకు ప్రాథమిక హక్కుగా మార్చడమే కాకుండా, ఈ చట్టం పాఠశాలలకు నిర్దిష్ట మార్గదర్శకాలను నిర్దేశిస్తుంది. RTE చట్టం యొక్క లక్ష్యాలను నెరవేర్చడానికి ఈ క్రింది ప్రమాణాలు మరియు నిబంధనలు తప్పనిసరి అని చట్టం సూచిస్తుంది:

1. పిల్లవాడిని వయస్సుకి తగిన తరగతిలో చేర్చాలి మరియు ఇతరులతో సమానంగా ఉండటానికి, సూచించిన విధంగా ప్రత్యేక శిక్షణ పొందే హక్కు ఉంటుంది.
2. చట్టం ప్రారంభమైన మూడు సంవత్సరాల కాలంలోగా స్కూల్ లేని ఆవాసంలో పాఠశాలను ఏర్పాటు చేయాలి.
3. ఈ చట్టం యొక్క నిబంధనలను నిర్వహించడానికి నిధులు సమకూర్చడానికి కేంద్ర ప్రభుత్వం మరియు రాష్ట్ర ప్రభుత్వాలకు ఏకకాల బాధ్యత ఉంటుంది.
4. ప్రైవేటు పాఠశాలలు తరగతి నమోదు సంఖ్యలో కనీసం 25 శాతంబడుగు, బలహీన వర్గాలకు మరియు వెనుక బడిన వర్గాలకు చెందిన పిల్లలకు కేటాయించడం మరియు చదువు పూర్తయ్యే వరకు ఉచిత మరియు నిర్బంధ విద్యను అందించడం.
5. ఏ పాఠశాల లేదా వ్యక్తి, పిల్లవాడిని చేర్చేటప్పుడు, ఏదైనా క్యాపిటేషన్ ఫీజును వసూలు చేయరాదు మరియు పిల్లవాడిని, లేదా అతడి లేదా ఆమె తల్లిదండ్రులు లేదా గార్డియన్/లు, ఏదైనా స్క్రీనింగ్ ప్రక్రియకు లోబడి ఉండాలి.
6. ఏ పాఠశాలలో ప్రవేశించిన పిల్లవాడిని ఏ తరగతిలోనైనా తిరిగి ఉంచకూడదు లేదా ప్రాథమిక పాఠశాల పూర్తయ్యే వరకు పాఠశాల నుండి బహిష్కరించకూడదు.

7. తగిన ప్రభుత్వ లేదా స్థానిక అధికారుల ద్వారా స్థాపించబడ్డ, స్వంతంగా ఉన్న లేదా నియంత్రించబడ్డ స్కూలు కాకుండా, సిఫారసు చేయబడ్డ గుర్తింపు సర్టిఫికేట్ పొందకుండా, ఏ స్కూలు కూడా స్థాపించబడదు లేదా విధిని నిర్వహించరాదు. ఈ చట్టం ప్రారంభానికి ముందు ఒక పాఠశాలను ఏర్పాటు చేసినట్లయితే, అది ప్రారంభమైన తేదీ నుండి మూడు సంవత్సరాల వ్యవధిలో, అటువంటి నిబంధనలు మరియు ప్రమాణాలను తన స్వంత ఖర్చుతో పూర్తి చేయడానికి చర్యలు తీసుకుంటుంది.
8. అన్ని ప్రభుత్వ మరియు ఎయిడెడ్ పాఠశాలలు స్థానిక అధికారం యొక్క ఎన్నుకోబడిన ప్రతినిధులు, అటువంటి పాఠశాలల్లో ప్రవేశించిన పిల్లల తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయులతో కూడిన పాఠశాల నిర్వహణ కమిటీని ఏర్పాటుచేయాలి, 75 శాతం మంది సభ్యులు తల్లిదండ్రులు లేదా సంరక్షకులుగా ఉంటారు.
9. నిర్దేశిత కనీస అర్హతలున్న ఏ వ్యక్తి అయినా ఉపాధ్యాయునిగా నియామకానికి అర్హత కలిగి ఉండాలి. ఈ చట్టం ప్రారంభంలో ఉపాధ్యాయుడు కనీస అర్హతలు లేకపోతే, అతడు లేదా ఆమె ఐదు సంవత్సరాల కాల వ్యవధిలో అటువంటి కనీస అర్హతలు పొందాలి.
10. కరిక్యులంను అమలు చేసేటప్పుడు, పిల్లవాడి యొక్క నాలెడ్జ్ మరియు దాని యొక్క అనువర్తించే అతడి లేదా ఆమె యొక్క సామర్థ్యాన్ని సమగ్రంగా మరియు నిరంతరం మదింపు చేసేలా అకడమిక్ అథారిటీ ధృవీకరించాలి.

**మౌలిక సదుపాయాలు మరియు మానవ వనరుల ఆవశ్యకతలకు** సంబంధించి ప్రతి స్కూలు కూడా కనీస ప్రమాణాలను కలిగి ఉండాలని విద్యా హక్కు చట్టం స్పష్టంగా పేర్కొంటుంది.

| Class | Admitted children | Number of teachers |
|---|---|---|
| Class I to Class V | 0-60 | 2 |
| | 61-90 | 3 |
| | 91-120 | 4 |
| | 121-200 | 5 |
| | >150 | 5 plus 1 Head teacher |
| | >200 | PTR(excluding Head teacher)<40 |
| Class VI to Class VIII | At least one teacher per class so that there shall be at least one teacher for science and mathematics, social studies and languages<br>At least one teacher for every 35 children<br>Where admission of children is above 100, a full time teacher and part time instructors for Art education, Health and Physical education and Work Education | |
| **Building** | | |
| All weather buildings consisting of at least one classroom for every teacher and an office cum store cum Head teacher's room, barrier free access, separate toilets for boys and girls, safe and adequate drinking water facilities for all children, a kitchen where mid-day meals are cooked in the school, a playground and arrangements for securing the school building by a boundary wall or fencing. | | |
| **Minimum number of working days/instructional hours in an academic year** | | |
| Working days | Class I to Class V<br>Class VI to Class VIII | 200<br>220 |
| Instructional hours | Class I to Class V<br>Class VI to Class VIII | 800<br>1000 |
| Minimum number of working hours per week for the teacher – 45 teaching, including preparation hours | | |
| Teaching learning equipment shall be provided to each class as required | | |
| Library – a library in each school providing newspapers, magazines and books on all subjects, including story books | | |
| Play materials, games and sports equipment shall be provided to each class as required | | |

## విద్యాహక్కు చట్టం ప్రభావంపై చర్చ (Discussion on Impact of the RTE Act):-

విద్యాహక్కు చట్టం యొక్క ప్రభావం కింద తెలుపబడిన అంశాలలో అధ్యయనం చేయబడింది.

1. నమోదులో పెరుగుదల (Increase in Enrollment)
2. మెరుగైన మౌలిక సదుపాయాల కల్పన/నిబంధన (Improved Infrastructure Norms)
3. నాణ్యమైన విద్య (Quality Education)
4. ఉపాధ్యాయుడు (Teacher)
5. ఆర్థికంగా బలహీనంగా ఉన్నవారికి 25% సీట్లు కేటాయించడం (Reserved seats for Economically Weaker Section (EWS))
6. No Detention ≠ No Assessment

ఇప్పుడు మనం ఒక్కొక్క దానిపై క్షుణంగా చర్చిద్దాం!

### 1. నమోదులో పెరుగుదల (Increase in Enrollment):-

విద్య హక్కు చట్టం వల్ల ప్రాథమికోన్నత స్థాయిలో (తరగతి 6-8) విద్యార్థుల నమోదు పెరిగింది. జాతీయంగా, 2009 నుంచి 2016 మధ్య ప్రాథమికోన్నత పాఠశాలలో ఉన్న విద్యార్థుల సంఖ్య 19.4 శాతం పెరిగింది (పట్టిక 1 చూడండి). గ్రామీణభారతంలో కేవలం 3.3 శాతం మంది పిల్లలు మాత్రమే 6-14 సంవత్సరాల వయస్సుగలవారు బడి బయట ఉన్నారు.

పట్టిక – 1 : Percentage increase in enrolment in the upper primary levels

| Year | No. of students enrolled in class VI-VIII (in %) (upper primary) | Year-on-year increase (in %) |
|---|---|---|
| 2007-08 | 50,911,110 | NA |
| 2009-10 | 54,467,415 | 6.5 |
| 2011-12 | 61,955,154 | 12 |
| 2013-14 | 66,471,219 | 6.8 |
| 2015-16 | 67,593,727 | 1.7 |

తాజా నివేదిక ప్రకారం భారతదేశం అంతటా ప్రాంతీయ అసమానతలు ప్రముఖంగా ఉన్నాయి. మన దేశంలో వివిధ రాష్ట్రాల ప్రాథమిక, ప్రాథమికోన్నత మరియు ఉన్నత పాఠశాలలకు మరియు మన దేశ Gross Enrollment Ratio (GER) పట్టిక -2లో పొందుపరచడం జరిగింది. **అన్ని ప్రాంతాలలో లేదా రాష్ట్రాలలో ఈ ఎన్రోల్మెంట్ ఒకేలా ఉన్నాయా? ఎందుకు? దీనిని ఒక్క సారి పరిశీలించి దీనిపై మీ అభిప్రాయాన్ని తెలపండి.**

ఉదాహరణకు: ప్రాథమిక పాఠశాలలకు జీఈఆర్ 101.36, లక్షద్వీప్ లో 80.59 శాతం నుంచి 149.15 శాతానికి పెరిగింది. అసోం, బీహార్, ఢిల్లీ, కెరెలా, ఒడిశా, రాజస్థాన్, తమిళనాడు వంటి రాష్ట్రాలకు వరుసగా 113.43, 97.96, 110.67, 95.42, 105.84, 101.53, 102.56 గా ఉంది.

దీనిని మనం గమనించినట్లయితే, వివిధ ప్రాంతాలు మరియు రాష్ట్రాలకు వేర్వేరు అవసరాలు ఉన్నాయి, ఒక చర్య లేదా పథకాన్ని విశ్వవ్యాప్తం చేయలేము. అవసరాలు మరియు రాష్ట్రాల సామర్థ్యాల ప్రకారం పథకాలను సవరించాలి.

**అభ్యసనం:-**

- **కింది పట్టిక నుండి ప్రాథమికొన్నత స్థాయిల్లో మొదటి మూడు స్థానాలలో మరియు చివరి మూడు స్థానాలలో GER ఉన్న రాష్ట్రాలను గుర్తించి జాతీయ GER కి రాష్ట్రాల GERకి మధ్య ఉన్న వ్యత్యాసాన్ని ఒక పట్టిక రూపంలో రాయండి.**

రాష్ట్రాలు, ప్రాథమికోన్నత విభాగంలో వారి నమోదు సంఖ్య క్రమంగా పెరుగుదలను చూసింది, మధ్యప్రదేశ్, అస్సాం మరియు పశ్చిమ బెంగాల్ లు అదే కాలంలో గణనీయంగా తగ్గాయి. (పట్టిక 3 చూడండి)

**పట్టిక – 3: Age Specific Enrolment Ratio (ASER):-**

| State/UT | 6+ to 10+ years | | | | 11+ to 13+ years | | | | 6+ to 13+ years | | | | 14+ to 15+ years | | | | 16+ to 17+ years | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| | Boys | Girls | Total | | Boys | Girls | Total | | Boys | Girls | Total | | Boys | Girls | Total | | Boys | Girls | Total | |
| | 2015-16 | | 2014-15 | 2015-16 | 2015-16 | | 2014-15 | 2015-16 | 2015-16 | | 2014-15 | 2015-16 | 2015-16 | | 2014-15 | 2015-16 | 2015-16 | | 2014-15 | 2015-16 |
| A & N Islands | 84.49 | 81.68 | 84.21 | 83.08 | 86.85 | 80.60 | 85.72 | 83.70 | 85.40 | 81.26 | 84.79 | 83.32 | 88.09 | 89.08 | 85.57 | 88.58 | 58.68 | 59.54 | 67.36 | 59.10 |
| Andhra Pradesh | 71.28 | 73.07 | 84.07 | 72.14 | 83.14 | 83.12 | 78.32 | 83.13 | 75.75 | 76.86 | 81.87 | 76.28 | 77.51 | 78.79 | 60.82 | 78.12 | 50.99 | 50.75 | 33.93 | 50.87 |
| Arunachal Pradesh | - | - | - | - | - | - | - | - | - | - | - | - | 94.24 | 93.94 | 82.43 | 94.09 | 56.26 | 53.97 | 61.31 | 55.12 |
| Assam | - | - | - | - | 84.40 | 93.83 | 90.30 | 88.99 | 94.71 | 99.88 | - | 97.23 | 70.84 | 80.80 | 71.70 | 75.66 | 41.04 | 46.26 | 39.87 | 43.49 |
| Bihar | 98.61 | - | 94.71 | - | - | - | - | - | - | - | 99.95 | - | 64.39 | 75.25 | 58.32 | 69.35 | 30.87 | 34.65 | 30.45 | 32.57 |
| Chandigarh | 72.72 | 82.88 | 79.33 | 77.19 | 85.98 | 96.60 | 95.84 | 90.51 | 77.72 | 87.88 | 85.47 | 82.14 | 86.34 | 91.62 | 89.05 | 88.59 | 69.98 | 74.66 | 73.58 | 71.90 |
| Chhattisgarh | 93.91 | 94.09 | 95.49 | 94.00 | 95.90 | 97.30 | 94.29 | 96.58 | 94.64 | 95.27 | 95.04 | 94.95 | 81.99 | 84.54 | 85.08 | 83.25 | 59.83 | 62.73 | 59.05 | 61.26 |
| D & N Haveli | 85.63 | 83.36 | 83.39 | 84.53 | 91.71 | 84.89 | 87.92 | 88.44 | 87.85 | 83.92 | 85.04 | 85.95 | 80.32 | 75.81 | 80.70 | 78.20 | 41.53 | 46.05 | 38.89 | 43.51 |
| Daman & Diu | 72.54 | 78.70 | 78.96 | 75.29 | 74.55 | 83.83 | 80.91 | 78.61 | 73.27 | 80.52 | 79.66 | 76.48 | 60.72 | 72.47 | 74.15 | 65.55 | 21.82 | 37.42 | 36.25 | 26.92 |
| Delhi | 99.25 | - | - | - | - | - | - | - | - | - | - | - | 97.59 | - | - | - | 63.54 | 74.81 | 70.89 | 68.60 |
| Goa | 95.92 | 99.58 | 98.92 | 97.65 | 92.71 | 98.37 | 97.76 | 95.35 | 94.70 | 99.13 | 98.48 | 96.78 | 98.96 | - | 96.99 | - | 70.45 | 77.11 | 70.97 | 73.56 |
| Gujarat | 90.06 | 93.34 | 92.06 | 91.57 | 90.59 | 92.15 | 89.90 | 91.29 | 90.27 | 92.89 | 91.23 | 91.47 | 73.12 | 63.04 | 65.52 | 68.52 | 40.30 | 34.32 | 39.82 | 37.53 |
| Haryana | 80.45 | 84.08 | 86.24 | 82.06 | 88.58 | 98.36 | 94.45 | 92.71 | 83.54 | 89.20 | 89.30 | 86.02 | 83.00 | 83.90 | 84.10 | 83.39 | 44.57 | 42.72 | 46.73 | 43.75 |
| Himachal Pradesh | 92.50 | 94.07 | 93.60 | 93.24 | - | - | - | - | 95.50 | 97.10 | 96.31 | 96.25 | - | - | 90.80 | - | 66.90 | 66.75 | 70.32 | 66.83 |
| Jammu & Kashmir | 77.68 | 79.46 | 78.04 | 78.52 | 67.25 | 70.19 | 68.52 | 68.62 | 73.75 | 76.03 | 74.50 | 74.82 | 63.53 | 61.30 | 57.93 | 62.47 | 40.79 | 39.36 | 42.97 | 40.11 |
| Jharkhand | 98.10 | 99.47 | 97.96 | 98.76 | - | - | - | - | - | - | - | - | 71.22 | 76.47 | 66.11 | 73.71 | 41.24 | 45.72 | 46.01 | 43.33 |
| Karnataka | 98.96 | 99.17 | 97.29 | 99.06 | 86.91 | 88.98 | 94.24 | 87.90 | 94.41 | 95.39 | 96.14 | 94.88 | 79.90 | 81.67 | 65.28 | 80.74 | 40.81 | 45.16 | 39.39 | 42.88 |
| Kerala | 91.61 | 91.93 | 91.45 | 91.76 | 94.39 | 96.28 | 96.43 | 95.31 | 92.69 | 93.59 | 93.38 | 93.13 | 97.53 | 99.82 | 92.65 | 98.64 | 62.35 | 68.20 | 64.55 | 65.21 |
| Lakshadweep | 85.57 | 76.69 | 82.01 | 81.01 | 89.96 | 77.58 | 83.89 | 83.15 | 87.19 | 77.05 | 82.74 | 81.85 | 86.57 | 92.06 | - | 89.42 | 69.99 | 80.38 | 70.69 | 75.60 |
| Madhya Pradesh | 85.04 | 83.96 | 89.87 | 84.53 | 87.81 | 94.00 | 92.56 | 90.68 | 86.08 | 87.58 | 90.86 | 86.79 | 75.04 | 73.60 | 68.09 | 74.37 | 48.57 | 46.34 | 51.08 | 47.52 |
| Maharashtra | 89.20 | 89.31 | 89.06 | 89.25 | 93.72 | 97.85 | 95.23 | 95.61 | 90.90 | 92.43 | 91.37 | 91.61 | 90.79 | 88.76 | 85.33 | 89.85 | 62.87 | 61.14 | 58.99 | 62.07 |
| Manipur | - | - | - | - | - | - | - | - | - | - | - | - | - | - | 92.76 | - | 60.79 | 56.24 | 61.20 | 58.51 |
| Meghalaya | 97.61 | 99.77 | 98.98 | 98.67 | - | - | - | - | - | - | - | - | - | - | - | - | 60.90 | 71.02 | 58.27 | 65.90 |
| Mizoram | - | 99.06 | 96.75 | - | - | - | - | - | - | - | - | - | - | - | - | - | 71.77 | 71.75 | 63.15 | 71.76 |
| Nagaland | 83.01 | 85.11 | 86.06 | 84.02 | - | - | - | - | 91.33 | 95.41 | 95.10 | 93.28 | 69.39 | 74.70 | 55.65 | 71.94 | 42.87 | 44.09 | 36.05 | 43.47 |
| Odisha | - | - | - | - | 87.97 | 87.76 | 82.61 | 87.87 | 97.18 | 95.55 | 94.25 | 96.38 | 72.56 | 73.56 | 58.08 | 73.06 | @ | @ | @ | @ |
| Puducherry | 78.58 | 88.10 | 85.90 | 82.93 | 82.70 | 92.43 | 91.47 | 87.14 | 80.15 | 89.74 | 88.01 | 84.53 | 76.23 | 91.63 | 74.26 | 83.22 | 37.85 | 50.88 | 51.66 | 43.75 |
| Punjab | 85.16 | 90.24 | 90.74 | 87.41 | - | - | 97.83 | - | 95.29 | - | 93.44 | 97.79 | 67.81 | 71.49 | 79.20 | 69.40 | 63.33 | 61.41 | 60.70 | 62.49 |
| Rajasthan | 83.91 | 82.56 | 81.30 | 83.28 | 94.09 | 94.19 | 90.62 | 94.14 | 87.55 | 86.55 | 84.60 | 87.09 | 82.80 | 73.30 | 67.05 | 78.41 | 55.69 | 45.10 | 51.66 | 50.74 |
| Sikkim | 78.48 | 76.72 | 81.28 | 77.61 | - | - | - | - | 94.42 | 93.83 | 94.43 | 94.13 | - | - | - | - | 83.38 | 93.81 | 87.30 | 88.55 |
| Tamil Nadu | - | - | 99.42 | - | 92.04 | 95.41 | 92.71 | 93.65 | 97.08 | 99.09 | 96.74 | 98.05 | 89.59 | 97.62 | 84.26 | 93.42 | 51.20 | 61.31 | 58.31 | 56.04 |
| Telangana | 89.77 | 90.12 | 91.76 | 89.94 | 89.99 | 92.14 | 89.60 | 91.03 | 89.85 | 90.89 | 90.93 | 90.36 | 90.75 | 97.18 | 77.40 | 93.86 | 27.53 | 29.52 | 45.59 | 28.49 |
| Tripura | 98.25 | 99.03 | - | 98.63 | - | - | - | - | - | - | - | - | 97.30 | - | - | 98.68 | 54.31 | 52.85 | 54.60 | 53.61 |
| Uttar Pradesh | 83.24 | 90.30 | 89.11 | 86.54 | 70.06 | 84.64 | 75.89 | 76.60 | 78.50 | 88.37 | 84.45 | 83.05 | 66.53 | 68.65 | 61.98 | 67.52 | 49.00 | 46.77 | 51.45 | 47.92 |
| Uttarakhand | 91.25 | 92.21 | 92.68 | 91.70 | 84.03 | 85.53 | 82.22 | 84.74 | 88.52 | 89.67 | 88.71 | 89.06 | 81.62 | 81.97 | 73.34 | 81.79 | 57.32 | 61.13 | 62.40 | 59.14 |
| West Bengal | 98.68 | 99.55 | 96.56 | 99.10 | 98.26 | - | - | - | 98.52 | - | 98.66 | - | 76.19 | 90.76 | 73.62 | 83.29 | 42.56 | 52.03 | 48.39 | 47.06 |
| **All India** | **90.27** | **93.17** | **92.16** | **91.64** | **89.78** | **98.30** | **91.80** | **93.72** | **90.09** | **94.98** | **92.03** | **92.39** | **76.55** | **79.29** | **70.29** | **77.83** | **47.69** | **48.28** | **48.07** | **47.97** |

*: Enrolment of a specific age-group enrolled, irrespective of the level of education, as a percentage of the population of the same age-group. +: Enrolment Ratios are based on child population provided by the Department of Higher Education, Ministry of HRD. As per update on (http://mhrd.gov.in/statist?field_statistics_category_tid=163, date of access: 30th June, 2016). @: In a few states such as Odisha higher secondary is part of higher education which may not have been covered under U-DISE.

**అభ్యసనం:-**

- పై పట్టిక నుండి ఉన్నత స్థాయిలో, మొదటి మూడు స్థానాలలో మరియు చివరి మూడు స్థానాలలో ఉన్న రాష్ట్రాలను గుర్తించి జాతీయ ASER కి రాష్ట్రాల ASERకి మధ్య ఉన్న వ్యత్యాసాన్ని ఒక పట్టిక రూపంలో రాయండి. దీనిపై మీ అభిప్రాయాలను రాయండి.

